# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | శనివారం • 25-3-2023 • సంపుటి:7 • సంచిక:79 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM


చైత్రమాసం, శనివారం, తిథి: చవితి, సా. 4.23 వరకు, నక్షత్రం: భరణి, మ.1.19 వరకు, తదుపరి కృత్తిక, వర్జ్యం: మ.1.40-3.18 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.58-మ.12.46 వరకు, రాహుకాలం: ఉ.9.21-10.51 వరకు

## 15 రోజుల్లోపు లొంగిపోండి

**కొవిడ్ వేళ విడుదలైన ఖైదీలకు ఆదేశం**



2

## 6 నెలల్లో జీపీఎస్ ఆధారిత టోల్ వ్యవస్థ

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ**

2



# రాహుల్ గాంధీపై అనర్హత వేటు

- లోక్‌సభ సచివాలయం నిర్ణయం
- భారత్ కోసం పోరాడుతున్నా
- ఎంతవరకైనా వెళతా
- రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- ప్రజాస్వామ్యంలో ఇది చీకటి రోజు
- ప్రతిపక్షాలకే కక్ష సాధింపులకు పాల్పడుతున్నారు
- బీజేపీ సర్కారుపై విపక్షాల ఆగ్రహం



న్యూఢిల్లీ, మార్చి 24: కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభలో పెద్ద షాక్ తగిలింది. ఆ పార్టీ అగ్రనేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేస్తూ లోక్‌సభ సచివాలయం నిర్ణయం తీసుకుంది. పరువు నష్టం కేసులో గుజరాత్‌లోని సూరత్ కోర్టు ఆయనకు రెండేళ్ల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చిన మరుసటి రోజే.. ఆ తీర్పు కాపీని పరిశీలించిన అనంతరం లోక్‌సభ సచివాలయం చర్యలు చేపట్టింది. 'దొంగలందరికీ మోదీ అనే ఇంటిపేరే ఎందుకు ఉంటుందో?' అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ ..మిగతా 2లో

## భారత్ కోసం పోరాడుతున్నాం..

**ఎంతవరకైనా సిద్ధం**

**రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ, మార్చి 24: పార్లమెంట్ సభ్యునిగా అనర్హత వేటు పడిన తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. తాను భారత్ స్వరం కోసం పోరాడుతున్నానని.. ఎంతవరకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని అవమానించేలా చేసిన వ్యాఖ్యకు పరువునష్టం కేసులో దోషిగా తేలిన ఒక రోజు రాహుల్‌పై అనర్హత వేటు పడడం ..మిగతా 2లో

## దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై..

## సుప్రీంకు 14 విపక్ష పార్టీలు



న్యూఢిల్లీ, మార్చి 24: రాజకీయ కుట్రలో భాగంగా సీబీఐ, ఈడీ వంటి సంస్థలను మోదీ సర్కారు దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తున్న విపక్షాలు తాజాగా ఈ విషయంపై మూకుమ్మడిగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రతిపక్షాలపై కేంద్ర దర్యాప్తు ఏజెన్సీల వివక్షపూరిత వినియోగానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతృత్వంలో 14 రాజకీయ పార్టీలు శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. ఈ పిటిషన్‌ను స్వీకరించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. ఏప్రిల్ 5న విచారణ చేపట్టేందుకు అంగీకరించింది.కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వంటి దర్యాప్తు సంస్థలు.. కేవలం భాజపా ప్రత్యర్థులనే లక్ష్యంగా చేసుకుంటున్నాయని ఈ పిటిషన్ లో విపక్షాలు ఆరోపించాయి. ఒకవేళ సీబీఐ, ఈడీ కేసులు ఎదుర్కొంటున్న ..మిగతా 2లో

## రోడ్డెక్కిన ప్రతిపక్ష ఎంపీలు

**ఢిల్లీలో తీవ్ర ఉద్రిక్తత**




న్యూఢిల్లీ, మార్చి 24: అదానీ-హిండెన్‌బర్గ్ వ్యవహారం, రాహుల్‌కు జైలు శిక్ష తదితర అంశాలపై ప్రతిపక్ష పార్టీ ఎంపీలు శుక్రవారం ఆందోళనకు దిగాయి. విపక్ష పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు నేడు పార్లమెంట్ నుంచి నిరసన ర్యాలీ చేపట్టారు. అయితే, వీరిని పోలీసులు అడ్డుకోవడంతో ఢిల్లీలో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఆందోళన చేస్తున్న విపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదానీ - హిండెన్‌బర్గ్ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీతో విచారణ చేపట్టాలని కొంతకాలంగా విపక్షాలు ఆందోళన చేస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై పార్లమెంట్లో చర్చ జరగకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై శుక్రవారం కూడా ప్రతిపక్ష సభ్యులు ఉభయ సభల్లో ఆందోళనకు ..మిగతా 2లో

## బీజేపీ చర్యలకు భయపడం

**రాహుల్ సోదరి ప్రియాంక గాంధీ**



న్యూఢిల్లీ, మార్చి 24: రాహుల్ గాంధీ అనర్హత వేటు అంశంపై ప్రియాంక గాంధీ స్పందించారు. బీజేపీ చర్యలకు తాము భయపడేది లేదని ట్వీట్ చేశారు. బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు రాహుల్ గాంధీపై చాలా సార్లు అనుచిత వ్యాఖ్యలు చేసారని.. రాహుల్ గాంధీ ..మిగతా 2లో

## ఐటీ స్కామ్‌లో చంద్రబాబుకు ముడుపులు

- అమరావతి నిర్మాణాల్లోనూ భారీ అక్రమాలు
- విదేశాల్లో డబ్బులు చేతులు మారాయి
- అసెంబ్లీలో సీఎం జగన్ ప్రసంగం
- అసెంబ్లీ నిరవధిక వాయిదా
- మొత్తం 27 బిల్లులకు ఆమోదం



అమరావతి, మార్చి 24 (మనం న్యూస్): నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ అవినీతికి పాల్పడ్డారంటూ అసెంబ్లీ సాక్షిగా సీఎం జగన్ సంచలన ఆరోపణలు చేశారు. అంతేకాదు.. అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సభలో వివరించారు. శుక్రవారం నాడు అసెంబ్లీలో ప్రసంగించిన సీఎం జగన్.. చంద్రబాబు పాలనలో అవినీతే టార్గెట్‌గా సంచలన వివరాలు వెల్లడించారు. షాపూర్జీ పల్లోంజి సంస్థకు రూ.8 వేల కోట్ల కాంట్రాక్టులు ఇచ్చి రూ.143 కోట్లు వసూలు చేశారన్నారు సీఎం జగన్. పల్లోంజి ప్రతినిధిగా మనోజ్ వాసుదేవ్, చంద్రబాబు తరపున ప్రతినిధిగా ఆయన వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాస్.. ఈ ఇద్దరి మధ్య వర్తిత్వంతో డబ్బులు చేతులు మారాయని వెల్లడించారు సీఎం జగన్.షెల్ కంపెనీల ద్వారా ఈ నిధులను మళ్లించినట్లు చెప్పారు. దుబాయ్‌లో చంద్రబాబుకి రూ.15 కోట్లు చెల్లింపులు జరిగాయని, మొత్తంగా ..మిగతా 2లో

## నలుగురు వైసీపీ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు

- క్రమశిక్షణ కమిటీ నిర్ణయం
- రూ. 10 15 కోట్లకు చంద్రబాబు కొనుగోలుచేశారు
- ఇలాంటి వ్యవహారాలు ఏ పార్టీకైనా నష్టమే
- విశ్వాసం లేనప్పుడు పార్టీలో ఉంచడం అనవసరం
- వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి



## ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య

**రాహుల్ కోసం పోరాడుతాం**



న్యూఢిల్లీ, మార్చి 24: లోక్‌సభ ఎంపీగా రాహుల్ గాంధీపై అనర్హత వేటు పడిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా మండిపడింది. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య అని, రాహుల్ కోసం పోరాటం చేస్తామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు. రాహుల్‌పై వేటు నియంతృత్వ చర్య అని, బీజేపీ కుట్రలను తిప్పికొడతామని.. నిజాలు మాట్లాడితే ఎన్డీయే సర్కారు ఓర్చుకోవడం లేదని ..మిగతా 2లో

## దేవుడు స్క్రిప్ట్ తిరిగి రాశాడు

- ఇక అన్‌స్టాపబుల్..
- ఎమ్మెల్సీ ఎన్నికలతో వైసీపీకి దిమ్మతిరిగింది
- వచ్చే ఎన్నికల్లో మనకు అధికారం ఖాయం
- ప్రతి ఇంటికీ వెళ్లి వైసీపీ అక్రమాలు తెలియజేయాలి
- పార్టీ కోసం పనిచేసే వారే నా ఆప్తులు
- ఈసారి కార్యకర్తలకు పెద్దపీట వేస్తాం
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



అమరావతి, మార్చి 24 (మనం న్యూస్): పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలతో పాటు ఎమ్మెల్యే కోటాలోని ఓ ఎమ్మెల్సీ స్థానాన్ని గెలుకున్ని టీడీపీలో కొత్త జోష్ వచ్చింది. మంగళగిరిలో టీడీపీ జోన్ - 3 సమావేశంలో పాల్గొన్న టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి దిమ్మ తిరిగింది.. ఆ దెబ్బ నుంచి ..మిగతా 2లో

## అసెంబ్లీలో మళ్ళీ అదే సీన్

**ఆఖరి రోజూ టీడీపీ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు**

**ఈసారి రెడ్ లైన్ నిబంధన వర్తింపు**



అమరావతి, మార్చి 24 (మనం న్యూస్): ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో సస్పెన్షన్ల ప్రస్థానం కొనసాగింది. బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయినప్పటి నుంచి టీడీపీ సభ్యుల్ని సస్పెండ్ చేస్తూనే ఉన్నారు. తాజా గా అసెంబ్లీలో అమల్లోకి వచ్చింది రెడ్ లైన్ నిబంధన. స్పీకర్ పోడియం చుట్టూ రెడ్ లైన్ ఏర్పాటు చేశారు. గీత దాటి పోడియంలోకి జొరబడే ప్రయత్నం చేస్తే ఆటోమేటిక్‌గా సస్పెన్షన్ అవుతారు. ఈ మేరకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు స్పీకర్ తమ్మినేని సీతారాం. రెడ్ లైన్ ఇవతల నిలబడి నినాదాలు చేశారు టీడీపీ ఎమ్మెల్యేలు. ప్రశ్నోత్తరాల సమయంలో ఇలాగే కొనసాగింది. సభ ప్రారంభం కాగానే తాము ఇచ్చిన వాయిదా తీర్మానం పై చర్చకు పట్టుబట్టారు టీడీపీ సభ్యులు. జీవో నెంబర్ 1పై ..మిగతా 2లో

## ఇక ఆ ఎమ్మెల్యేలకు, పార్టీకి సంబంధం లేదు

**మంత్రి అంబటి రాంబాబు**



అమరావతి, మార్చి 24 (మనం న్యూస్): ఇక, ఆ నలుగురు ఎమ్మెల్యేలకు పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు మంత్రి అంబటి రాంబాబు.. నలుగురు ఎమ్మెల్యేలను బేరసారాలు చేసుకునే టీడీపీ అభ్యర్థిని ..మిగతా 2లో


**మంచిమాట**

ఎదుటివారిలో తప్పలు వెతకడం పనిగా పెట్టుకుంటే బంధువులూ స్నేహితులూ ఎవరూ మిగలరు.

**శుభోదయం**


## కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన నిధులు ఇవే

- 2023-24 బడ్జెట్‌లో రూ. 41,338 కోట్ల కేటాయింపు
- స్థానిక సంస్థలకు రూ.8,077 కోట్లు
- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



అమరావతి, మార్చి 24 (మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన నిధులకు సంబంధించిన వివరాలను శాసన మండలిలో ప్రకటించారు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి.. కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన నిధుల వివరాలను మండలిలో ప్రస్తావించారు. 2023-24 వార్షిక బడ్జెట్‌లో భాగంగా కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.41,338 కోట్ల కేటాయింపులు వచ్చాయని వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం ప్రతిపాదించిన ప్రకారం, స్థానిక సంస్థలకు సంబంధించి రూ.8,077 కోట్లు కేటాయింపులు వచ్చాయని.. అయితే, కేంద్రం నుంచి వివిధ పథకాల ద్వారా ఏపీకి రావాల్సిన నిధులు రూ.19,794 కోట్లుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన విశ్వవిద్యాలయానికి రూ.30 కోట్లు, అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీకి రూ.40 కోట్లు, విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి రూ.168 కోట్లు, గుంటూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్‌కి రూ.23.20 కోట్లు, అనంతపురం ప్రశాంతి నిలయానికి రూ.12 లక్షలు కేటాయించినట్టు శాసన మండలిలో వెల్లడించారు.

## రూ.6,356 కోట్లు మురిగిపోయాయి

**ఏపీ ఆర్థిక స్థితిపై కాగ్ నివేదిక**




అమరావతి, మార్చి 24 (మనం న్యూస్): ఏపీ ఆర్థిక స్థితిగతులపై ఆడిట్ నివేదికను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) సమర్పించింది. 2022 మార్చి 31 తేదీతో ముగిసిన సంవత్సరానికి సంబంధించిన నివేదికను కాగ్ కార్యాలయం అందజేసింది. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు, రెవెన్యూ, రవాణా తదితర అంశాలపై నివేదిక ఇచ్చింది. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా వచ్చిన రూ.6,356 కోట్ల గ్రాంట్ మురిగిపోయిందని.. గత ఏడాదితో పోలిస్తే చెల్లించాల్సిన రుణాలు రూ.24,257 కోట్ల మేర పెరిగాయని పేర్కొంది. ''బడ్జెటేతర రుణాలు రూ.1,18,394 కోట్లు నమోదయ్యాయి. డిస్కమ్‌లు, నీటిపారుదల ప్రాజెక్టులకు చెల్లించాల్సిన బకాయిలు మరో రూ.17,804 కోట్లు ఉన్నాయి. వీటినీ బడ్జెట్లో చూపకపోవడంతో ..మిగతా 2లో

## 15 రోజుల్లోపు లొంగిపోండి

న్యూఢిల్లీ, మార్చి 24: కొవిడ్ ఉద్ధృతి వేళ జైళ్లలో రద్దీని తగ్గించేందుకుగానూ.. శిక్ష అనుభవిస్తోన్న దోషులు, విచారణ ఖైదీలను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే, వారందరూ 15 రోజుల్లోపు సంబంధిత జైలు అధికారుల ముందు లొంగిపోవాలని సుప్రీం కోర్టు శుక్రవారం ఆదేశించింది. మహమ్మారి సమయంలో అత్యవసర, మధ్యంతర బెయిళ్లపై విడుదలైనవారు ఈ మేరకు లొంగిపోవాలని జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సీటీ రవికుమార్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. లొంగిపోయిన అనంతరం విచారణ ఖైదీలు.. రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ధర్మాసనం తెలిపింది. అదే విధంగా దోషులు సైతం లొంగిపోయిన తర్వాత.. తమ శిక్షను రద్దు చేయాలని కోరుతూ, చట్టాలకు లోబడి న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చని చెప్పింది. ఇదిలా ఉండగా.. కరోనా తీవ్రత దృష్ట్యా 'సుప్రీం' ఆదేశాలకు అనుగుణంగా ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సుల మేరకు.. వివిధ రాష్ట్రాల్లో స్వల్ప తీవ్రత కలిగిన నేరాలకు పాల్పడిన అనేక మంది నేరస్థులు, విచారణ ఖైదీలను విడుదల చేశారు. తాజాగా వారందరూ లొంగిపోవాలంటూ సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

## 6 నెలల్లో జీపీఎస్ ఆధారిత టోల్ వ్యవస్థ

న్యూఢిల్లీ, మార్చి 24: జాతీయ రహదారులపై టోల్ ఫీజు వసూలుకు జీపీఎస్- ఆధారిత వ్యవస్థను ఆరు నెలల్లో తీసుకొస్తామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ప్రస్తుతం ఉన్న టోల్ ప్లాజాల స్థానే వీటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బందులను తప్పడంతో పాటు, ప్రయాణించిన దూరానికే ఫీజు వసూలు చేయడం వీలుపడుతుందని చెప్పారు. ఈ మేరకు పరిశ్రమల సమాఖ్య సీఐఐ నిర్వహించిన కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడారు. ప్రస్తుతం టోల్ ఫీజు వసూళ్ల ద్వారా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు ఏటా రూ.40వేల కోట్లు ఆదాయం వస్తోందని, రాబోయే రెండు మూడేళ్లలో ఈ మొత్తం రూ.1.40 లక్షల కోట్లకు పెరగనుందని గడ్కరీ అంచనా వేశారు. వాహనం ఆగకుండానే నంబర్ ప్లేట్లను రీడ్ చేసే ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం రవాణా శాఖ పనిచేస్తోంది. 2018-19 నాటికి టోల్ ప్లాజాల వద్ద ఒక్కో వాహనం సగటున 8 నిమిషాల పాటు వేచి ఉండాల్సి వచ్చేదని, ఫాస్టాగ్ అమల్లోకి వచ్చాక ఆ సమయం సగటున 47 సెకన్లకు తగ్గిందని మంత్రి వివరించారు. అయితే, ఇప్పటికీ నగర శివార్లలో ముఖ్యంగా రద్దీ సమయాల్లో వేచి ఉండే సమయం మరింత ఎక్కువ ఉంటోంది.

**అలాగైతే మనమే నంబర్ 1**

జమ్మూకశ్మీర్లో ఇటీవల గుర్తించిన లిథియం నిల్వలను సమర్థంగా వినియోగించుకుంటే భారత ఆటోమొబైల్ రంగం ప్రపంచంలోనే అగ్రస్థానానికి చేరుకుంటుందని గడ్కరీ అన్నారు. ప్రస్తుతం ఏటా 1200 టన్నుల లిథియంను దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. 2022లోనే జపాన్ను దాటి మూడో అతిపెద్ద ఆటోమొబైల్ మార్కెట్గా భారత్ అవతరించిందని, లిథియంను సమర్థంగా వినియోగిస్తే అమెరికా, చైనాను దాటి అగ్రస్థానంలో నిలవడం ఖాయమని చెప్పారు. దేశం అభివృద్ధి చెందాలంటే తగిన మౌలిక సదుపాయాలు ఉండాలన్న గడ్కరీ.. భవిష్యత్లో ప్రజా రవాణాను, విద్యుత్ బస్సులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

## దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై.. సుప్రీంకు 14 విపక్ష పార్టీలు

(మొదటిపేజీ తరువాయి)

నేతలు భాజపాలో చేరితే.. ఆ తర్వాత వారిపై ఉన్న కేసులు ముగిసిపోతున్నాయని దుయ్యబట్టాయి. ''95 శాతం కేసులు ప్రతిపక్షాలపైనే. అరెస్టుకు ముందు, తర్వాత దర్యాప్తు సంస్థలు పాటిస్తున్న మార్గదర్శకాలు ఏమిటీ?'' అని విపక్ష పార్టీలు ఈ పిటిషన్‌లో కోరాయి. కాంగ్రెస్ సహా, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, జనతా దళ్ యునైటెడ్, భారత్ రాష్ట్ర సమితి, రాష్ట్రీయ జనతా దళ్, సమాజ్వాదీ పార్టీ, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే వర్గం), నేషనల్ కాన్ఫరెన్స్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు, డీఎంకే పార్టీలు సంయుక్తంగా ఈ పిటిషన్ దాఖలు చేశాయి. మరోవైపు విపక్షాల ఆరోపణలను భాజపా తోసిపుచ్చింది. దర్యాప్తు ఏజెన్సీలు స్వతంత్రంగానే పనిచేస్తున్నాయని మరోసారి స్పష్టం చేసింది.

## బీజేపీ చర్యలకు భయపడం

(మొదటిపేజీ తరువాయి)

తండ్రి ఎవరని బీజేపీ సీఎం ప్రశ్నించారని, గతంలో ప్రధాని మోదీ సైతం కశ్మీరీ పండితులను అవమానించేలా మాట్లాడారని ప్రియాంక ట్వీట్ చేశారు. నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీల గురించి రాహుల్ మాట్లాడితే కోర్టులో జడ్జిలు శిక్ష వేశారని, స్పీకర్ అనర్హత వేటు వేశారని అన్నారు. ప్రధాని మోదీ, బీజేపీ నాయకులు ఏం మాట్లాడినా ఎలాంటి చర్యలు ఉండవని ప్రియాంక ట్వీట్ చేశారు.

## ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య

(మొదటిపేజీ తరువాయి)

మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ ఓబీసీ వర్గాలను దొంగలతో పోల్చారని బీజేపీ చీఫ్ జేపీ నడ్డా చేసిన ఆరోపణను కాంగ్రెస్ శుక్రవారం తోసిపుచ్చింది. పాలకపక్షం పారిపోయిన నీరవ్ మోదీ, లలిత్ మోదీ వంటి వారిని సమర్థిస్తోందని, కుల రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించింది. దొంగతనంలో మొదట సహాయం అందించి ఆపై కుల రాజకీయాలను ప్రయోగిస్తున్నారని ఖర్గే మండిపడ్డారు. ఇది సిగ్గుచేటన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజల సొమ్ముతో ఎవరు పారిపోయారనే దానిపై తమ పార్టీ సమాధానాలు వెతుకుతోందని, అయితే బీజేపీ ప్రధాన సమస్య నుంచి దృష్టి మరల్చేందుకు ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు. వారు వెనుకబడిన తరగతులను అవమానించేలా మాట్లాడుతున్నారు. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ కులాలు, మైనారిటీల కోసం కాంగ్రెస్ ఎల్లప్పుడూ నిలబడి పోరాడుతోంది. మనువును నమ్మే ఈ ప్రజలు వెనుకబడిన తరగతుల గురించి మాట్లాడుతున్నారని ఖర్గే అన్నారు. మరోవైపు ఈ పరిణామంపై మరో సీనియర్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ స్పందించారు. ఈ చర్యపై మౌనంగా ఉండబోమని, న్యాయ పోరాటం చేస్తామన్నారు. రాజకీయంగా ఎదుర్కొంటాం. మేము మౌనంగా ఊరుకునేది లేదు. అదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంపై జేపీసీ వేయాలని కోరితే.. రాహుల్ గాంధీని అనర్హత వేటు వేశారని మండిపడ్డారు. వాస్తవాలను వక్రీకరిస్తున్నాడని, పరువు నష్టం రాజకీయాలు చేస్తున్నాడని జేపీ నడ్డాపై జైరాం రమేష్ విరుచుకుపడ్డారు. క్రిమినల్ పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించిన గుజరాత్ కోర్టుపై ప్రశ్నలు లేవనెత్తినందుకు కాంగ్రెస్‌పై దాడి చేసిన కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌పై కూడా ఆయన మండిపడ్డారు.

## అసెంబ్లీలో మళ్ళీ అదే సీన్

(మొదటిపేజీ తరువాయి)

వాయిదా తీర్మానంపై చర్చకు పట్టుబట్టారు టీడీపీ సభ్యులు.స్పీకర్ రూలింగ్‌కు వ్యతిరేకంగా రెడ్ లైన్ దాటి వచ్చారు టీడీపీ ఎమ్మెల్యేలు. దీంతో ఆటోమేటిక్ సస్పెన్షన్ వర్తించిందని స్పష్టం చేశారు స్పీకర్ తమ్మినేని సీతారాం. రెడ్ లైన్ దాటవద్దని స్పీకర్ హెచ్చరించినా టీడీపీ సభ్యులు పట్టించుకోలేదు. అయినా పోడియం ఎక్కిన టీడీపీ సభ్యుల తీరుపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 11 మంది టీడీపీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేస్తూ నిర్ణయం ప్రకటించారు స్పీకర్ తమ్మినేని సీతారాం. ఇవాళ వెలగపూడి రామకృష్ణ, బెందాళం అశోక్, గద్దె రామ్మోహన్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి, నిమ్మకాయల, ఏలూరి సాంబశివరావు, చినరాజప్ప, డోల స్వామి, మంతెన రామరాజులను సభనుంచి సస్పెండ్ చేశారు.

# రాహుల్ గాంధీపై అనర్హత వేటు

(మొదటిపేజీ తరువాయి)

వ్యాఖ్యానించారంటూ గుజరాత్ బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ సూరత్ న్యాయస్థానంలో పరువునష్టం దావా వేశారు. దాదాపు నాలుగేళ్ల తర్వాత దీనిపై గురువారం విచారించిన న్యాయస్థానం రాహుల్‌కు రెండేళ్ల పాటు జైలు శిక్షవిధించింది. రాహుల్ అభ్యర్థన మేరకు ఈ కేసులో వ్యక్తిగత పూచీకత్తుపై న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసిన కోర్టు.. ఉన్నత న్యాయస్థానంలో అప్పీలు దాఖలుకు వీలుగా 30 రోజుల సమయం ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఏదైనా కేసులో నిందితులు దోషులుగా తేలిన తర్వాత జైలు శిక్ష పడిన వారికి ప్రజాప్రతినిధిగా కొనసాగే అవకాశం ఉండదంటూ ప్రజాప్రాతినిధ్య చట్టంలో చేసిన మార్పులకు అనుగుణంగా లోక్‌సభ సచివాలయం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం- రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ జైలుశిక్ష పడిన వ్యక్తి.. తీర్పు వెలువడిన తేదీ నుంచి రాజ్యాంగ పదవుల్లో ఉండటానికి అర్హత కోల్పోతారు. జైలు శిక్షకాలంతో పాటు మరో ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా అనర్హులు అవుతారు. ప్రజాప్రతినిధులు దోషులుగా తేలిన వెంటనే అనర్హులుగా పరిగణించాలని 2013లో సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

కేరళలోని వయనాడ్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాహుల్ గాంధీ ఆర్టికల్ 102(1)(ఇ)లోని నిబంధనల ప్రకారం దోషిగా తేలిన తేదీ నుంచి (23 మార్చి, 2023) అనర్హుడైనట్టు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. భారత రాజ్యాంగంలోని ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 8కి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొంది. లోక్‌సభ సచివాలయం విడుదల చేసిన నోటిఫికేషన్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత మనీశ్ తివారీ స్పందించారు. లోక్‌సభ సచివాలయం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన తప్పుబట్టారు. ''లోక్‌సభ సచివాలయం ఒక ఎంపీపై అనర్హత వేటు వేయరాదు. రాష్ట్రపతి ఎన్నికల కమిషన్‌తో సంప్రదించిన తర్వాత చేయాల్సి ఉంటుంది'' అని ఆయన పేర్కొన్నారు.

**పోరాటం కొనసాగుతుంది.. కాంగ్రెస్ ట్వీట్**

''రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. ఆయన మీ కోసం, ఈ దేశం కోసం వీధుల నుంచి మొదలుకొని పార్లమెంటు వరకు నిరంతరం పోరాడుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు సాధ్యమైన ప్రతీ ప్రయత్నం చేస్తున్నారు. ఎన్ని కుట్రలు జరిగినా సరే.. ఆయన ఎట్టిపరిస్థితుల్లో ఈ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటారు. న్యాయపరంగా ముందుకెళ్తారు. పోరాటం కొనసాగుతుంది..'' అని ట్వీట్ చేసింది. ఈ ట్వీట్‌కు ఇటీవల లోక్‌సభలో రాహుల్ ప్రదర్శించిన మోదీతో అదానీ ఉన్న ఓ చిత్రాన్ని జత చేసింది.

# దేవుడు స్క్రిప్ట్ తిరిగి రాశాడు

(మొదటిపేజీ తరువాయి)

కోలుకోక ముందే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో దెబ్బ కొట్టాం. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చదువుకున్న వారు మాకు ఓట్లేయరని ఆ పార్టీ నేతలే చెప్పేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇక, వైసీపీ ఎమ్మెల్యేలకు సీఎం జగన్ మీద నమ్మకం లేదన్న ఆయన.. 23 సీట్లు అంటూ అవహేళన చేశారు. భగవంతుడు అదే స్క్రిప్ట్ తిరిగి రాశాడు. ఇక మీదట టీడీపీ అన్‌స్టాపబుల్.. గేరు మారుస్తాం.. స్పీడు పెంచింది.. సైకిల్ దూసుకెళ్తుంది.. అడ్డం వస్తే తొక్కుకుంటూ వెళ్తాం అన్నారు. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్టుగా అనురాధ గెలిచింది.. నాగరిక సమాజంలో ఆడబిడ్డలను ఎవ్వరూ వేధించరు.. కానీ, అనురాధను వైసీపీ నేతలు వేధించారని మండిపడ్డారు చంద్రబాబు. తెలుగుదేశం మరిన్ని విజయాలు సాధించాలి.. దాని సైన్యం కావాలి. ఆ సైన్యం కార్యకర్తలే అన్నారు. జగన్ చేసిన విధ్వంసం వల్ల 30 ఏళ్లు వెనక్కు వెళ్లాం. అప్పులు చేయడం.. రాష్ట్రాన్ని దోచుకోవడం.. ఇదే జగన్ పని అని ఆరోపించారు.. ప్రజావేదికను కూలగొట్టిన రోజే జగన్ వైఖరేంటో అర్థమైంది. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన దుర్మార్గుడు జగన్ అని.. జగన్ చేసిన అవమానాలను ఏపీ ప్రజలు భరిస్తున్నారన్నారు. మా తిక్కల ముఖ్యమంత్రి రాజధాని పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారని చెప్పుకోవాల్సి వస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక పోలవరం ఆగిపోయింది.. పోలవరం ఎత్తు తగ్గిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు అయితే.. బ్యారేజ్ కడతానని అంటున్నారు.. ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజ్ తరహాలో పోలవరం రూపంలో బ్యారేజ్ కడతారా..? అంటూ ఎద్దేవా చేశారు.టీడీపీ సామర్థ్యం తెలుసు కాబట్టే పోలవరం నిర్మాణ బాధ్యతలను నీతిఆయోగ్ మన ప్రభుత్వానికి అప్పజెప్పింది అన్నారు.. టీడీపీ కంటిన్యూ అయ్యింటే ఈపాటికే పోలవరం నిర్మాణం పూర్తి అయ్యేదన్నారు.. వైసీపీ విషయంలో ఇప్పటి నుంచి మరింత అప్రమత్తంగా ఉండాలి. అధికార పార్టీ మరిన్ని ఇబ్బందులు పెడుతుంది.. ఎదుర్కోవాలన్నారు.. జగన్‌ది ధనబలం.. టీడీపీది జనబలం అన్నారు.. కానీ, జనబలం ముందు ధనబలం ఆగలేదన్నారు.. పేదలను దోచుకున్న జగన్.. పేదల ప్రతినిధిగా మాట్లాడుతున్నారు. దేశంలోని అందరి ముఖ్యమంత్రులకున్న ఆస్తి కంటే జగన్ ఆస్తి ఎక్కువ అని.. ఇంతటి ఆస్తి ఉన్న జగన్ పేదల ప్రతినిధా..? అని ప్రశ్నించారు.. ప్రతి ఇంటికి వెళ్లి.. జగన్ చేసే మోసాన్ని వివరించాలి.. సంక్షేమం చేసింది మనమే.. పట్టభద్రుల్లో తిరుగుబాటు వచ్చింది.. దాని ఫలితమే.. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు. ఉభయ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల్లో ప్రజల తీర్పు వచ్చింది. ఇక్కడ కూడా ఎన్నికల ఏకపక్షమే అనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు చంద్రబాబు.. కష్టపడ్డ కార్యకర్తలను వెతుక్కుంటూ పార్టీనే వాళ్ల వద్దకు వస్తుందన్న ఆయన.. వచ్చే టీడీపీ ప్రభుత్వంలో పైరవీలు ఉండవు.. కష్టపడిన కార్యకర్తలను ఎమ్మెల్యేలు గుర్తించకున్నా.. పార్టీ గుర్తిస్తుందన్నారు. పార్టీ కోసం పని చేసే వారే నా ఆప్తులు.. వారికే ప్రాధాన్యత. రాష్ట్రాన్ని బాగుచేయడం ఎంత ముఖ్యమో.. టీడీపీ కుటుంబ సభ్యులను కూడా బాగుచేయడం అంతే ముఖ్యం అన్నారు. అధికారం వస్తే.. మమ్మల్ని పట్టించుకోరనే అనుమానం కొందరిలో ఉంది. గతంలో నేను కార్యకర్తలను ఎక్కువ సమయం ఇవ్వలేకపోయిన మాట వాస్తవం. రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలి.. అభివృద్ధి చేయాలనే ఆలోచనలో ఉండిపోయాన్నారు. కానీ, ఈసారి కార్యకర్తలకే పెద్ద పీట వేస్తాం.. ఎన్ని పనులున్నా కార్యకర్తలే ముఖ్యం అన్నారు చంద్రబాబు.

## భారత్ కోసం పోరాడుతున్నాం

(మొదటిపేజీ తరువాయి)

గమనార్హం. భారతదేశం స్వరం కోసం నేను పోరాడుతున్నాను. ఎంత మూల్యం చెల్లించడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని హిందీలో రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. అనర్హత వేటు పడిన తర్వాత రాహుల్ గాంధీ తన నేరారోపణ, శిక్షపై ఉన్నత న్యాయస్థానం స్టే విధించకపోతే ఎనిమిదేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయలేరు. ఈ అంశంపై ప్రభుత్వంపై విరుచుకుపడిన కాంగ్రెస్.. ఇది భారత ప్రజాస్వామ్యానికి బ్లాక్ డే అని పేర్కొంది. చట్టబద్ధంగా, రాజకీయంగా పోరాటం చేస్తామని తేల్చి చెప్పింది.

## ఐటీ స్కామ్‌లో చంద్రబాబుకు ముడుపులు

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు, టీడీపీకి రూ. 143 కోట్లు చేరాయని ఆరోపించారు సీఎం జగన్. మనోజ్, శ్రీనివాస్ ఇళ్లలో ఐటీ సోదాల అనంతరం ఇన్వెస్టిగేషన్ వింగ్ అప్రైజల్ రిపోర్ట్ ఇచ్చిందని, దీని ఆధారంగానే భారీగా డబ్బు చేతులు మారినట్టు గుర్తించారన్నారు సీఎం జగన్. 5 శాతం వసూళ్లు చేసేలా పక్కా ప్లాన్ చేశారన్నారు సీఎం జగన్. మొత్తం రూ.2000 కోట్ల స్కామ్ జరిగినట్లు తెలుస్తోందని, ఇప్పటికే శ్రీనివాస్, మనోజ్‌ను విచారించిన ఐటీ శాఖ.. తాజాగా చంద్రబాబుకు కూడా నోటీసులు పంపిందని వెల్లడించారు సీఎం జగన్.చివరకు హైకోర్టు నిర్మాణంలో కూడా డబ్బులు చేతులు మారాయన్నారు సీఎం జగన్. సచివాలయం, అసెంబ్లీ, టిడ్కో హౌసింగ్ సహా అన్ని నిర్మాణాల్లో దోపిడీకి పాల్పడ్డారని.. ప్రజాధనం లూటీ అయిందన్నారు సీఎం. దుబాయిలో కూడా దిర్హామ్స్ రూపంలో మనీ చేతులు మారినట్టు తెలిపారు. ఐటీ శాఖ కూడా చంద్రబాబుకు నోటీసులు ఇచ్చారన్నారు. ఇటీవల బయటపెట్టిన స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో ఉన్న వ్యక్తులే ఇందులోనూ ఉన్నారని.. చంద్రబాబు టీమ్ అంతా కలిసి దోచుకున్నారని ఆరోపించారు సీఎం జగన్మోహన్ రెడ్డి.

**ఏపీ అసెంబ్లీ నిరవధిక వాయిదా..**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నిరవధిక వాయిదా పడింది. ఈ సమావేశాల్లో ద్రవ్య వినిమయ బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. మొత్తం 27 బిల్లులకు అసెంబ్లీ ఆమోదం తెలుపగా.. మూడు తీర్మానాలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

## రూ.6,356 కోట్లు మురిగిపోయాయి

(మొదటిపేజీ తరువాయి)

కీలకమైన మౌలిక సదుపాయాల కల్పన నిధులపై శాసనసభ నియంత్రణ కోల్పోయేందుకు కారణమైంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఏపీ 18.47 శాతం జీఎస్డీపీ వృద్ధి రేటు నమోదు చేసింది. 2021లో ఏపీ ఎఫ్ఆర్‌బీఎం చట్టాన్ని సవరించింది. తద్వారా ఆర్థిక రుణ పరిమితి పెంచుకునే ప్రయత్నం జరిగింది. రూ.688 కోట్ల రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయమని తప్పుగా వర్గీకరించారు. నవరత్నాల్లో భాగంగా వైఎస్ఆర్ గృహవసతి పథకాన్ని మూలధన వ్యయంగా ప్రభుత్వం చూపింది. లబ్ధిదారులకు ఇచ్చే ఇళ్ల స్థలాలు, ఇళ్లను రెవెన్యూ వ్యయంగా చూపాల్సి ఉంది. బడ్జెట్లో చూపని అదనపు రుణాలు పరిమితి కంటే అధికంగా ఉన్నాయి. స్మార్ట్ పట్టణాలు, కృషి వికాస్ యోజన, జాతీయ ఆరోగ్య మిషన్ లాంటి పథకాలకు రాష్ట్ర వాటా విడుదల కాకపోవటం వల్ల అవి సరిగా అమలు కాలేదు. రూ.3540 కోట్లు విడుదల చేయాల్సి ఉన్నా రాష్ట్రం వివిధ పథకాలకు తన వాటా విడుదల చేయలేదు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో కేపిటల్ వ్యయం తక్కువగా ఉంది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ మొత్తం అప్పులు రూ.3,72,503 కోట్లు. దీనిలో 90 శాతం మేర రుణాలు 13.99 శాతం వడ్డీ తో తీసుకున్నవే. 2018 నుంచి 2022 వరకూ అంతర్గత రుణాలు 77.54 శాతం మేర పెరిగాయి. గడచిన ఐదేళ్లలో తలసరి రుణం 61 శాతం మేర పెరిగింది. బడ్జెటేతర రుణాలు కూడా కలిపితే తలసరి రుణ భారం రూ.92,797గా నమోదైంది'' అని కాగ్ తన నివేదికలో పేర్కొంది.

## బీజేపీ మహాధర్నాకు హైకోర్టు అనుమతి

హైదరాబాద్, మార్చి 24 (మనం న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ వ్యవహారంపై భారతీయ జనతా పార్టీ శనివారం ఇందిరాపార్కు వద్ద చేపట్టే మహాధర్నాకు తెలంగాణ హైకోర్టు అనుమతి ఇచ్చింది. ధర్నాలో 500 మంది మాత్రమే పాల్గొనాలని సూచించింది. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని ఆదేశించింది. తొలుత మహాధర్నాకు పోలీసులు నిరాకరించడంతో భాజపా హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం మహాధర్నాకు షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. మరోవైపు లీకేజీ వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం సిట్ దర్యాప్తును ముమ్మరం చేసింది. ఇప్పటివరకు ఇద్దరిని ప్రధాన నిందితులుగా గుర్తించిన పోలీసులు 19 మందిని సాక్షులుగా చేర్చారు.

## ఇక ఆ ఎమ్మెల్యేలకు, పార్టీకి సంబంధం లేదు

(మొదటిపేజీ తరువాయి)

బరిలో పెట్టిందని ఆరోపించిన ఆయన.. ఎమ్మెల్యేలను, మనుషులను సంతలో కొనుగోలు చేసినట్టు చేశారని ఫైర్ అయ్యారు.. తెలంగాణ లో కూడా ఒక నామినేటెడ్ ఎమ్మెల్యేను కొనుగోలు చేసే ప్రయత్నం చేసి అడ్డంగా దొరికిపోయాడు అంటూ చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. రూ.10 కోట్ల నుంచి రూ.15 కోట్లు ఆఫర్ చేసి.. ఓట్లు వేయించుకున్నారు అని ఆరోపించారు. నలుగురు ఎమ్మెల్యేలను కొని ఒక ఎమ్మెల్సీ గెలిస్తే.. డబ్బులు పెట్టి కొనటం వ్యూహం ఎలా అవుతుంది? అని ప్రశ్నించారు. అయితే, చంద్రబాబు కుట్ర ఫలించింది.. ఎమ్మెల్యేలు సంతలో వస్తువుల్లా అమ్ముడు పోయి శునకానందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రలోభాలకు గురైన వాళ్ళు రేపు బయటకు వచ్చి లబోదిబో మంటారు అని సెటైర్లు వేశారు అంబటి రాంబాబు.. అమ్ముడుపోయిన ఎమ్మెల్యేలు క్షమకు అర్హులు కారన్న ఆయన.. ఓటును అమ్ముకుని దుర్మార్గానికి పాల్పడ్డారు.. ప్రొసీజర్ పాటించకుండా ఎందుకు సస్పెండ్ చేస్తారు అని కోటంరెడ్డి అనటం సిగ్గు చేటు.. పిలిచి బట్టలు పెట్టాలా? అంటూ ఫైర్ అయ్యారు. ఇలాంటి వాళ్ళు చంద్రబాబు డైరెక్షన్ లో ఇంకా ఎక్కువగా మాట్లాడతారు.. ఇక నుంచి ఈ నలుగురు ఎమ్మెల్యేలకు, పార్టీకి సంబంధం లేదు.. వీళ్ళు వెళ్ళి చంద్రబాబు చంక ఎక్కవచ్చు అన్నారు. ఇప్పటికీ చెబుతున్నాం వచ్చే ఎన్నికల్లో 175కు 175 స్థానాలు సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఇంకా జగన్ వ్యాన్ ఎక్కి ప్రజల్లోకి వెళ్లలేదు.. ఆ రోజు ప్రజలు ఉప్పెనలా ఎలా వస్తారో మీరే చూస్తారు అని వ్యాఖ్యానించారు అంబటి రాంబాబు.. నలుగురికి టికెట్లు ఉండవని ముఖ్యమంత్రి జగన్ చెప్పటంతోనే వీళ్ళు బయటకు వెళ్ళారన్న ఆయన.. నిన్న కూడా వీరికి టికెట్ ఇవ్వటం సాధ్యం కాదని చెప్పారు.. జగన్ స్ట్రెయిట్ ఫార్వార్డ్ రాజకీయాలు చేస్తారు. కానీ, మా పక్కనే కూర్చుని, మాతో మాట్లాడుతూ టీడీపీకి ఓటు వేయటం మోసం కాదా? అని మండిపడ్డారు. చంద్రబాబు డబ్బుకు ఆశపడిన ఈ నలుగురు ఎమ్మెల్యేలు పశువుల్లాంటి వారు.. వీళ్ళకు పుట్ట గతులు ఉండవని హెచ్చరించారు.. మళ్ళీ అసెంబ్లీలో వీళ్ళు అడుగు పెట్టే అవకాశం లేదని జోస్యం చెప్పారు. ప్రజల్లో వ్యతిరేక వచ్చింది అంటున్నావుగా.. మళ్ళీ వారాహి, దత్త పుత్రుడు ఎందుకు? ఒంటరిగా రాగలవా? సత్తా ఉందా? అంటూ చంద్రబాబుకు సవాల్ విసిరారు మంత్రి అంబటి రాంబాబు.

## మహిళా రిజర్వేషన్ల కోసం ఉద్యమం ఉధృతం

**మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందే**

**వినూత్న రీతిలో దేశవ్యాప్తంగా కార్యక్రమాలు**

**దేశంలో యూనివర్సిటీలు, కాలేజీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు, చర్చలు.. - వచ్చే నెలలో కార్యక్రమాల ప్రణాళిక**

**-కార్యాచరణను ప్రకటించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

నిజామాబాద్, మార్చి 24 (మనం ప్రతినిధి): చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడానికి మహిళా బిల్లును తీసుకురావాలంటూ కల్వకుంట్ల కవిత ఉద్యమాన్ని ఉధృతం చేశారు. ఇప్పటికే జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేయడంతోపాటు దాదాపు 18 పార్టీలతో, ఆయా మహిళా, సంఘాలతో సంఘాలతో భారత్ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందేనని ఆమె అన్నారు. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే మహిళా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని కవితతో పాటు పలు పార్టీల నేతలు డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం విస్మరించినందున ఆందోళనని మరింత తీవ్ర రూపం చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ వినూత్న రీతిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని ఆమె అన్నారు. మిస్డ్ కాల్ కార్యక్రమాన్ని మొదలుపెట్టడంతోపాటు దేశంలో యూనివర్సిటీలు, కాలేజీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు, చర్చలు నిర్వహించనున్నారు. వచ్చే నెలలో ఈ కార్యక్రమాలు నిర్వహించేలా కవిత ప్రణాళిక రూపొందించడం జరిగింది అన్నారు.మహిళా బిల్లుకు మద్దతు కోసం దేశంలోని ప్రముఖ విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, ఆలోచనపరులు, మేధావులకు కల్వకుంట్ల కవిత పోస్టు కార్డులు వ్రాయడం జరుగుతుందన్నారు.మహిళా బిల్లు ఉద్యమాన్ని విస్తరించడంలో భాగంగా ఆమె సామాజిక మాధ్యమాల్లో ఒక పోస్టర్ ను విడుదల చేయడం జరిగిందన్నారు. మహిళలకు సాధికారత కల్పిద్దాం, దేశానికి సాధికారత కల్పిద్దాం. మహిళల రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వండి... అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. 'మహిళా రిజర్వేషన్ బిల్లు ఎందుకు.. ప్రాధాన్యం కాకూడదు' అని పోస్టర్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

# నలుగురు వైసీపీ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు

అమరావతి, మార్చి 24 (మనం న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ పాల్పడ్డారన్న కారణంతో నలుగురు ఎమ్మెల్యేలపై అధికార వైసీపీ చర్యలకు దిగింది. ఆనం రామనారాయణ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉండవల్లి శ్రీదేవిలను సస్పెండ్ చేసినట్లు వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు.

ఈ మేరకు వైసీపీ క్రమశిక్షణ కమిటీ నిర్ణయం తీసుకుందని చెప్పారు. పార్టీ అధ్యక్షుడితో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఒక్కో ఎమ్మెల్యేకు రూ.10 నుంచి రూ.15 కోట్లు ఇచ్చి చంద్రబాబు కొనుగోలు చేశారని సజ్జల ఆరోపించారు.

''ఇలాంటి కొనుగోలు వ్యవహారాలు ఏ పార్టీకైనా నష్టమే. రోగ కారణాన్ని తక్షణం గుర్తించి ఇలాంటి వాటిని తొందరగా తొలగించుకోవాలి. అందుకే మా పార్టీ అధ్యక్షుడు సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నారు. విశ్వాసం లేనప్పుడు పార్టీలో ఉంచడం అనవసరం. అందుకే వారితో అవసరం లేదని తొలగించాం. ఆ నలుగురూ క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారని పార్టీ నమ్మింది కాబట్టే సస్పెండ్ చేశాము. కేవలం అసంతృప్తి వల్ల ఎవరూ బయటకు వెళ్లిపోరు. ప్రలోభాలకు గురిచేస్తేనే వారు క్రాస్ ఓటింగ్ చేశారు. కానీ, టీడీపీ నుంచి వచ్చిన వాళ్లు మాపై అభిమానంతో వచ్చారు. వాళ్లు టీడీపీ నుంచి బయటకు రావడానికి పార్టీలో అసంతృప్తే కారణం'' అని సజ్జల అన్నారు.

**చాలా రిలాక్స్‌గా ఉన్నా: మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి**

తనను సస్పెండ్ చేస్తూ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సస్పెండ్ చేయడం వల్ల చాలా సంతోషంగా ఉందన్నారు. ''వైసీపీ నిర్ణయంతో చాలా రిలాక్స్‌గా ఉన్నాను. మంచి చేసిన వారికే చెడు చేసే ఆలోచనలు కొందరికి ఉంటాయి. అందులో వైసీపీ అగ్రనేతలు కొందరు ముందుంటారు. మేం శక్తి హీనులమైనందునే వాళ్లకు నచ్చిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు మద్దతు ప్రకటించి, ఇన్నాళ్లు ఆయన వెంట నడిచినందుకు ఘనంగా సత్కరించారు'' అని మేకపాటి అన్నారు. గతంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి జగన్ వెంటనడిస్తే.. ఇప్పుడు ఆయనే ఎమ్మెల్యే పదవిని తీసేశారని విమర్శించారు. బంగారం లాంటి తన నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. వైసీపీ ఎమ్మెల్యేలకు పార్టీలో గౌరవం లేదని, అతికొద్ది మందికి మాత్రమే అది దక్కుతోందని విమర్శించారు. అందుకే చాలా మంది ఎమ్మెల్యేలు బాధపడుతున్నారని మేకపాటి అన్నారు.

**సస్పెన్షన్ చేసిన విధానం సరికాదు: కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి**

తనను సస్పెండ్ చేయడంపై నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పందించారు. వైసీపీ నిర్ణయాన్ని సమర్థిస్తున్నట్లు చెప్పారు. అయితే, సస్పెండ్ చేస్తున్నట్లు ఏకపక్షాన నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. దానికి ఒక పద్ధతి ఉంటుందని, తొలుత షోకాజ్ నోటీసులు ఇచ్చి, వివరణ తీసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకోవాలన్నారు. కానీ, వైసీపీ పెద్దలు ఒంటెద్దుపోకడలతో నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు.

''సస్పెన్షన్ వారిష్టం. చేసిన విధానం మాత్రం సరికాదు. సస్పెండ్ చేసిన విధానంపై ఈసీ జోక్యం చేసుకోవాలి. ఈసీ కల్పించుకొని సజ్జలపై కేసు నమోదు చేయాలి. ఏకపక్షంగా, పెత్తందారుల్లా మమ్మల్ని సస్పెండ్ చేశారు. నోటీసు ఇవ్వకుండా.. వివరణ తీసుకోకుండా వేటు వేశారు. ఆనం రామనారాయణ రెడ్డి, నేను పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడాం సరే.. మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీదేవిపై ఏ ఆధారాల కింద చర్యలు తీసుకున్నారు. మేం డబ్బులకు అమ్ముడుపోయి ఓటేశామని అంటున్నారు. టీడీపీ, జనసేన సభ్యులు ఏం తీసుకొని వైసీపీకి ఓటు వేశారు'' అని కోటంరెడ్డి అన్నారు. వైసీపీ సస్పెండ్ చేయడం చాలా సంతోషంగా ఉందని, ఇక నుంచి మరింత స్వేచ్ఛగా మా అభిప్రాయాలను చెబుతామన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి పంచుమర్తి అనురాధ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 23 ఓట్లు దక్కించుకుని ఎమ్మెల్సీగా విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో తెదేపా 23 ఎమ్మెల్యే స్థానాలు దక్కించుకుంది. ఆ పార్టీ నుంచి గెలిచిన నలుగురు సభ్యులు వైకాపాలో చేరారు. దీంతో తెదేపా బలం 19 స్థానాలకే పరిమితమైంది. అయితే గురువారం విడుదలైన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో తెదేపా అభ్యర్థి అనురాధ 23 ఓట్లు సాధించారు. తెదేపా నుంచి గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలను వైకాపా లాక్కోగా... అదే వైకాపాలో అసంతృప్తిగా ఉన్న వారిలో నలుగురు తెదేపా అభ్యర్థినికి ఓటు వేయటంతో అనురాధ 23 ఓట్లు సాధించగలిగారు. వాస్తవంగా తెదేపా బలం ఎంతో.. ఈ ఎన్నికల్లో అన్నే ఓట్లు వచ్చాయి.

## క్షయ వ్యాధిపై అవగాహనా ర్యాలీ



బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 24, మనం న్యూస్: బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మాధవి, పి. వి. దివాకర్ ల ఆధ్వర్యంలో శుక్రవారం క్షయ వ్యాధి పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. పుర వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ క్షయ వ్యాధి లక్షణాలు, నిర్మూలన పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సచివాలయం యం యల్ హెచ్ పి లు, హెల్త్ సూపర్ వైజర్ సుబ్రహ్మణ్యం, ఏ యన్ యం రత్నమ్మ, ఆశాలు గ వరి, పద్మావతి, మునెమ్మ, మునివేలు పాల్గొన్నారు.

## ప్రపంచ చేయ నివారణ దినోత్సవ కార్యక్రమం



శాంతిపురం, మార్చి 24, మనం న్యూస్: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ కార్యక్రమం లో భాగంగా రాళ్ళబుదుగూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి ఉషారాణి ఆధ్వర్యంలో ఆశ వర్కర్లతో కలిసి ర్యాలీగా వెళ్లి బస్టాండు కూడలిలో మానవహారంగా ఏర్పడి క్షయ వ్యాధి నివారణ కోసం మరియు వ్యాధి పై అవగాహన కల్పించే నినాదాలు చేస్తూ ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేస్తూ ప్లే కార్డు లను ప్రదర్శిస్తూ తిరిగి ర్యాలీగా ఆరోగ్య కేంద్రానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## 2014 ఎన్నికలకు టీడీపీ శ్రేణులు సమయాత్తం కావాలి

● ఎన్ సి బి వ్యక్తిగత కార్యదర్శి మనోహర్



రామకుప్పం, మార్చి 24, మనం న్యూస్: రామకుప్పం మండల టి. డి. పీ కార్యాలయంలో శుక్రవారం చంద్రబాబునాయుడు వ్యక్తిగత కార్యదర్శి కార్యకర్తలు నాయకులతో సమావేశమయ్యారు రానున్న 2014 ఎన్నికలకు గ్రామస్తాయినుండి పార్టీ శ్రేణులు సమయాత్తం కావాలన్నారు మండలంలో కొన్నిగ్రామ పంచాయితీల్లో పెండింగ్ లోఉన్న ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని తొందరగా పూర్తి చేయాలన్నారు ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఎన్నికైన ముగ్గురు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీలు మరియు ఎమ్మెల్యేలు ఓటింగ్ తో గెలుపొందిన తెలుగుదేశం ఎమ్మెల్సీ అనురాధ ఎన్నికైనందుకు హర్షవ్యక్తం చేశారు రాష్ట్రంలో ముగ్గురు టి. డి. పీ ఎమ్మెల్సీ అభ్యర్టులు గెలుపొందిన సందర్బంగా నెల 18 తేదీన వై. ఎస్సార్ సర్కిల్లో సంబరాలు చేసినందుకు 16 మంది పై అక్రమ కేసులు బానాయించడంతో ఈరోజు రామకుప్పం పోలీస్టేషన్ లో బెయిల్ సంతకాలు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి మాజీ అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి యూనిట్ ఇన్ చార్జీలు రామమూర్తి గంట్లగౌడు వెంకటరమణ యువత అధ్యక్షుడు విశ్వనాథ్ టి. వి రవి రామకృష్ణప్ప విజయ్ సుబ్రహ్మణ్యం రామలింగారెడ్డి పద్మనాభరెడ్డిబాలరాజు మంజునాథ్ ఆదిల్ తదితరులు పాల్గొన్నారు

## చంద్రగిరిలో ఎంపీ గల్లా జయదేవ్ జన్మదిన వేడుకలు




చంద్రగిరి, మార్చి 24, మనం న్యూస్ : సత్య ప్రమాణాలకు కొలువైన చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ కు పుదిపట్ల గ్రామ సర్పంచ్ బండి సుధా యాదవ్ ఆధ్వర్యంలో చంద్రగిరి మాజీ మంత్రి గల్లా అరుణకుమారి తనయుడు గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, 101 కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం స్థానిక టవర్ క్లాక్ కూడలిలో కేక్ కట్ చేసి, గల్లా అరుణ కుమారి, గల్లా జయదేవ్ అభిమానులు తమ నాయకుడు పుట్టినరోజున సంబరాలు చేసుకున్నారు.

## రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా అభిమానులకు విన్నూత ఆర్ట్



కుప్పం, మార్చి 24, మనం న్యూస్: 27 గ్లోబల్ స్టార్ రాంచరణ్ బర్త్ డే సంద్భంగా ఫ్యాన్స్ కి ఒక వినూత్న సందేశం తో కూడిన ఆర్ట్ నీ కుప్పం కి చెందిన పూరి ఆరట్స్ ( పురుషోత్తం ) వేశాడు ...ప్లాస్టిక్ వస్తువులు వాకం తగ్గించాలని ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ మీద రామ్ చరణ్ ఆర్ట్ వేశాడు. ఈ సారి బర్త్ డే లో అన్న దానం ,రక్త దానం తో పాటు ఒక మొక్క నీ కూడా దానం చేసి ఒక మొక్కను కూడా నాటాలని ఫ్యాన్స్ పిలుపునిచ్చారు ఇప్పుడు ఈ ఆర్ట్ సోషల్ మీడియా లో వైరల్ అవుతుంది

## ప్రతి శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ,

# గ్రామ వార్డు సచివాలయాల పని తీరుపై సమీక్ష

● పుట్టిన పిల్లల ఆధార్ అనుసంధానం వేగవంతం చేయాలి

● అసంక్రమిత వ్యాధుల సర్వే, వివరాల నమోదు యాప్ లో సత్వరమే పూర్తి చేయాలి

● ప్రభుత్వ పథకాల నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళిక బద్ధంగా అధికారులు పని చేయాలి

● లక్ష్య సాధనలో పురోగతి లేనిచో సంబంధిత అధికారులపై చర్యలు తప్పవు

● కలెక్టర్

తిరుపతి(కలెక్టరేట్), మార్చి 24, మనం న్యూస్: పాఠశాలల తనిఖీలను క్రమం తప్పకుండా చేపట్టాలని, పుట్టిన పిల్లలకు బర్త్ సర్టిఫికెట్ల జారీ మరియు ఆధార్ నమోదు, ఏపీ సేవ ద్వారా ప్రజలకు సేవలు, స్పందన, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించి సక్రమంగా అమలు అయ్యేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశం మందిరంలో వర్చువల్ విధానంలో అన్ని మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మునిసిపల్ కమిషనర్‌లతో, వైద్య అధికారులతో జిల్లా కలెక్టర్ పలు అంశాలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు వారానికి ఒకసారి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నెలకు ఒకసారి, మహిళా పోలీసులు నెలకు ఒకసారి వారి పరిధిలోని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి ఏవైనా సమస్యలు గుర్తించినచో వాటిని కన్సిస్టెంట్ రిథమ్ యాప్ లో అప్లోడ్ చేసి వాటి పరిష్కారం సత్వరమే జరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత హెచ్ఎంలు టికెట్ రైజ్ అయిన వాటిని సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఏవైనా పెండింగ్ ఉంటే వాటిని మూడు నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. పెండింగ్ ఉన్నచో దానికి ఎంపీడీవోలు సంబంధిత ఎంఈఓ, హెచ్ఎంలు బాధ్యత వహించాలని చర్యలు ఉంటాయని తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా బెనిఫిషరీ ఔట్ రీచ్ ప్రోగ్రాం సర్వే లో బాలింతల సర్వేలో వెల్ఫేర్ అసిస్టెంట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన సమాచారాన్ని సేకరించాలని రాబోయే మూడు నాలుగు రోజుల్లోపు పురోగతి ఉండాలని సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి డిఎంహెచ్ఓ సర్వే సకాలంలో పగడ్బందీగా జరిగేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. 6- 19 సంవత్సరాల పిల్లల ఆధార్ నమోదు, 0-5 సంవత్సరాల పిల్లలకు ఆధార్ నమోదుకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా ఆస్పత్రి, ఏరియా ఆసుపత్రి, పీహెచ్సీ, సిహెచ్,సి అర్బన్ హెల్త్ సెంటర్స్ లలో పుట్టిన పిల్లలకు సత్వరమే జనన ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని తదనుగుణంగా ఆధార్ నమోదుకు చర్యలు చేపట్టాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు వైద్యాధి కారులను సంప్రదించినప్పుడు పుట్టిన పిల్లల జనన ధృవీకరణ పత్రాలను వారికి అందజేయాలని సంబంధిత అధికారులు బిఓపి యాప్ లో ఆధార్ వివరాలతో నమోదు చేయాలని అన్నారు. ఆధార్ వివరాలు ఉండి బివోపి యాప్ లో నమోదు పెండింగ్ ఉన్న వాటిని మూడు రోజులలోపు పూర్తి చేయాలని ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. ఏపీ సేవ యొక్క సేవలు మరిన్ని పెంచి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిం చాలని, గ్రామ వార్డు సచివాలయాలను మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తనిఖీలు చేయాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ పాలనకు ఆదర్శంగా సేవలు అందాలని అన్నారు. స్పందన రిజిస్టర్ ను ఏర్పాటు తో పూర్తి వివరాల నమోదు మరియు ప్రతిరోజు మధ్యాహ్నం 3 నుండి 5 వరకు తప్పనిసరిగా సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి స్పందన గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను తీసుకోవాలని తెలిపారు.

గడపగడపకు మన ప్రభుత్వం కింద మంజూరు చేసినా ఇంకా ప్రారంభం కాని పనులను సత్వరమే ప్రారంభించాలని, కొత్త పనుల మంజూరు చేసిన వాటిని కూడా సత్వరమే ప్రారంభించాల్సి ఉంటుందని, సంబంధిత బిల్లులను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. వైయస్సార్ ఆసరా పథకం కింద మార్చి 26 వ తేదీ నుండి ఏప్రిల్ 5 వరకు వైయస్సార్



ఆసరా సంబరాలు పది రోజులు జరగనున్న నేపథ్యంలో ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్లు సంబంధిత శాసనసభ్యుల తో సమన్వయం చేసుకొని ప్రణాళికలు సిద్ధం చేసుకుని నేటి సాయంత్రానికి పథక సంచాలకులు డిఆర్డిఏ, మెప్మా వారికి పంపాలని సూచించారు. వైద్య శాఖ ను సమీక్షిస్తూ అసంక్రమిత వ్యాధుల సర్వే వివరాలను ఆన్లైన్లో యాప్ లో అప్లోడ్ చేయాలని సంబంధిత వైద్య అధికారులు వారి ఏఎన్ఎం లను సమీక్షించుకొని ఈరోజు పూర్తి చేయాలని ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని ఇందులో ఓపి మరియు ఫాలో అప్ యాక్షన్ సక్రమంగా ఉండేలా పీహెచ్సీల వారీగా, వైద్యాధికారుల వారీగా, విలేజ్ హెల్త్ క్లినిక్ లకు లక్ష్యాలను నిర్దేశిస్తూ డిఎంహెచ్వో ఉత్తర్వులు జారీ చేసి, క్షేత్ర పరిశీలన ఉండా లని ఎప్పటికప్పుడు వివరాలను ఆన్లైన్లో అప్డేట్ చేయాలని సూచించారు. ఇకనుండి ప్రతి శుక్రవారం గ్రామ వార్డు సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్ ల పనితీరు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ లపై వర్చువల్ విధానంలో సమీక్షిస్తానని ఎటువంటి అలసత్వం నిర్లక్ష్య వైఖరి కనిపించినా చర్యలు తప్పవని అందరూ అధికారులు బాధ్యతాయుతంగా లక్ష్యాలను అందిపుచ్చుకునేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని ఉన్నత స్థాయిలో ఈ అంశాలన్నీ సమీక్షిస్తున్నారని, లక్ష్యాలను అందిపుచ్చుకోవాలి అని హెచ్చరించారు. ఈ సమీక్షలో డి ఎం హెచ్ ఓ శ్రీహరి సిపిఓ అశోక్ కుమార్, డిసిహెచ్ఎస్ ప్రభావతి, డిఇఓ శేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జయలక్ష్మి, డి ఎల్ డి ఓ సుశీల దేవి, జిల్లా కోఆర్డినేటర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తరలిస్తున్న పాతనేరస్తుడు అరెస్టు

● కారుతో సహా కర్ణాటక మద్యం స్వాధీనం



మదనపల్లె, మార్చి 24, మనం న్యూస్ క్రైమ్: మద్యం తరలిస్తున్న ఓ పాత నేరస్థుడిని అరెస్టు చేసి కారు సహా రూ.2 లక్షలు విలువ చేసే కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తాలూకా సీఐ సత్యనారాయణ చెప్పారు. కర్ణాటక రాష్ట్రం శ్రీనివాసపురానికి చెందిన రాము (26) పాతనేరస్థుడు. ఈనేపథ్యంలో శుక్రవారం కారులో 17 బాక్స్ కర్ణాటక మద్యాన్ని మదనపల్లెకు తరలిస్తుండగా, దారిలో చిప్పిలిలో తాలూకా పోలీసులు పటు కున్నారు. వాహనాలను తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి ఆపకుండా వేగంగా వెళ్లిపోయాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కారును వెంబ డిస్తూ చేజ్ చేసి పట్టుకున్నారు. కారులో 17 బాక్స్ 816 టెట్రా ప్యాకెట్ల కర్ణాటక మద్యం ఉంది. కారు సహా మద్యాన్ని స్వాధీనం చేసుకుని రామును అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ కేసులో వాహనం సహా మద్యాన్ని సీజ్ చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈనేపథ్యంలో కారు సహా మద్యం రూ.2 లక్షలు విలువ చేస్తాయన్నారు. కాగా రాము ఆరునెలల కిందట మదనపల్లెకు మద్యం తరలిస్తూ చీకిలబైలు చెక్ పోస్టులో ఎస్ఈబీ పోలీసులకు పట్టుబడినట్లు చెప్పారు. దీంతోపాటు కర్ణాటకలో పలు మద్యం కేసులు ఉన్నాయన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు చంద్రశేఖర్, సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## పంచుమర్తి అనురాధ ఎమ్మెల్సీగా గెలుపు వైసిపి పార్టీకి చెంపపెట్టు

● రామినేని జయరాం నాయుడు



మదనపల్లి, మార్చి 24, మనం న్యూస్: అసెంబ్లీలో గురువారం జరిగిన ఎమ్మెల్యే కొటాలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన పంచుమర్తి అనురాధ 23 ఓట్లతో గెలుపొందడం వైసిపి పార్టీకి చెంపపెట్టు లాంటిదని మదనపల్లిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామనేని జయరాం నాయుడు అన్నారు.

తెలుగుదేశం పార్టీ బలపరిచిన ముగ్గురు గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థులు విజయ డంకా మోగించారని గురువారం అసెంబ్లీలో ఎమ్మెల్యే కోటాలో జరిగినటువంటి ఎన్నికల్లో సంఖ్యాబలం తక్కువ ఉన్నా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పంచమర్తి అనురాధను ఎమ్మెల్సీ అభ్యర్థినిగా బలపరచడం ఆమె సునాయాసంగా 23 ఓట్లతో గెలుపొందడం ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు శుభ పరిణామం అని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ విజయ డంకా మోగించడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే వైసీపీ పార్టీలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రులలో ఎమ్మెల్యేలలో వెన్నులో వణుకు మొదలైందని అందువల్లే వైసీపీ పార్టీలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు సైతం అధినేత మాటలు సైతం పక్కన పెట్టి పంచమర్తి అనురాధను గెలిపించారని అన్నారు. నారా లోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్రకు కూడా ప్రజల నుండి అనూహ్య స్పందన కనిపిస్తోందని ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారనిఅన్నారు.

## క్షయ వ్యాధి నివారణే లక్ష్యం

● జిల్లా కలెక్టర్





తిరుపతిటౌన్, మార్చి 24, మనం న్యూస్: క్షయ వ్యాధి నివారణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని జిల్లాలో దాదాపు వంద శాతం వైద్య పరీక్షలు నిర్వహించామని లక్ష్యాలను గుర్తించిన వారికి వైద్య చికిత్సలు అందించి 95 శాతం మందికి నయం చేయగలిగామని మిగిలిన వారికి కూడా వైద్య చికిత్సలు అందించి ఆరు నెలలకు సరిపడా పోషకాహార వస్తువులు కూడా అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం ప్రపంచ క్షయ వ్యాధి నివారణాదినోత్సవం సందర్భంగా స్థానిక రుయా ఆసుపత్రి నుండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభించి ప్రసంగించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు అధికంగా ఉన్న వారికి హెచ్.ఐ.వి. పరీక్షలు కూడా 98 శాతం వరకు పూర్తి చేశామని మందులు అందిస్తున్నామని తెలిపారు. క్షయ వ్యాధి లక్షణాలు తక్కువగా, మధ్యంతరంగా ఉన్నవారికి చికిత్స అందించి ఆరు నెలలలో నయం అయ్యేలా చర్యలు చేపడుతున్నామని, లక్షణాలు ఎక్కువగా ఉన్న వారికి నయం కావడానికి రెండు సంవత్సరాల వరకు పట్టే అవకాశం ఉందని అంతవరకూ కావాల్సిన మందులతో పాటు పోషకాహార వస్తువులను అందిస్తున్నామని అన్నారు. వీరికి అవసరమైన పోషకాహార వస్తువులను స్వచ్ఛంద సంస్థలు, సి.ఎస్.ఆర్. ఫండ్స్ తో రాష్ట్ర వ్యాప్తంగా అందించడం జరుగుతున్నదని అన్నారు. క్షయ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ఏవిధమైన లక్షణాలు ఉంటె వ్యాధి సంక్రమిస్తుందనే విషయాన్ని అవగాహనలో భాగంగా తెలియజేయాల్సి ఉంటుందని అన్నారు. క్షయ వ్యాధిని నయంచేయగలమని , నయమైన తరువాత వారి జీవన విధానం యధావిధిగా ఉంటుందని అన్నారు. జిల్లాలో క్షయ వ్యాధి యూనిట్ లు తిరుపతి , చంద్రగిరి, పుత్తూరు, రేణిగుంట, సత్యవేడు, శ్రీకాళహస్తి, గూడూరు, కోట, వెంకటగిరి, నాయుడుపేట, సూళ్ళూరుపేట లలో అందుబాటులో ఉన్నాయని క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు పూర్తిగా ఉచితమని అన్నారు. గత ఏప్రిల్ మాసం నుండి నిర్వహించిన పరీక్షలలో గుర్తించిన 5729 మంది వ్యాదిగ్రస్తులకు గాను 5268 మందికి వైద్య చికిత్సలు అందించి, 5261 మందికి హెచ్.ఐ.వి. పరీక్షలు కూడా నిర్వహించడం జరిగింది. ఇందులో 4916 మంది పూర్తిగా స్వస్థత పొందారు.మిగిలిన వారికి వైద్య చికిత్సలు, నిత్యావసర వస్తువులను అందించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో డి.ఎం.అండ్ హెచ్.ఓ. శ్రీహరి, జిల్లా టి.బి. కంట్రోల్ అధికారి డా. అరుణ సులోచన దేవి, డా.శ్రీనివాస రావు, డా.హనుమంత రావు, ఎస్.వి.మెడికల్ కాలేజ్ ప్రినిసిపల్ చంద్రశేఖరన్, రుయా సూపరింటెండెంట్ నాగ మునీంద్రుడు, పల్మనాలజిస్ట్ డా.సుబ్బారావు, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ ప్రతినిధులు, నర్సింగ్ కళాశాలల విద్యార్థినులు ర్యాలీలో పాల్గొన్నారు.

## ఆరుగురు జూదరుల అరెస్టు

మదనపల్లె, మార్చి 24, మనం న్యూస్ క్రైమ్: పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి వారినుంచి రూ.3,940 నగదు స్వాధీనం చేసుకున్నట్లు వన్‌ఆన్ ఎస్ఐ హరిహరప్రసాద్ చెప్పారు. మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లెలోని రాజానగర్ లో శుక్రవారం కొందరు వ్యక్తులు పేకాట ఆడుతుండగా వన్ టౌన్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఇందులో పట్టుబడిన అరుగురిని అరెస్టు చేసి వారినుంచి నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయ మహమ్మారిని తరిమికొడదాం





మదనపల్లె, మార్చి 24, మనం న్యూస్ క్రైమ్: క్షయ మహమ్మారిని తరిమి కొడదామంటూ ఐఎంఏ సభ్యులు దేశాయ్ తిప్పారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ వెస్లీలు పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మదనపల్లెలో రన్ ఫర్ టీబీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద డాక్టర్ తిప్పారెడ్డి రన్ ఫర్ ర్యాలీని ప్రారంభించారు. కాగా ఈ ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ నుంచి ప్రారంభమై సీటీఎంరోడ్డు మీదుగా ఎంఎల్ఎల్ ఆస్పత్రి వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ తిప్పారెడ్డి మాట్లాడుతూ క్షయ రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరి కృషి ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి వ్యాధి నివారణకు కృషి చేయాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. ఆరోగ్యవరం మెడికల్ డైరెక్టర్ వెస్లీ మాట్లాడుతూ ఏటా ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యాధి వ్యాప్తి. నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రన్ ఫర్ టీబీ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల్లో చైతన్యం వస్తేనే క్షయ అంతం అవుతుందన్నారు. లేకుంటే చాపకింద నీరులా విస్తరిస్తుందని వివరించారు. 2025 నాటికి క్షయ రహిత సమాజ స్థాపనే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ క్షయ బాధితులకు మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో మెరుగైన సేవలు అందిస్తు న్నామన్నారు. క్షయ అనుమానితులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వ హించి, వ్యాప్తికి అడ్డుకట్ట వేస్తున్నట్లు చెప్పారు. దీంతో క్షయ అదుపులోకి వచ్చిందన్నారు. బాధితులు రికవరీ అవుతుండగా కేసులు తగ్గుముఖం పట్టినట్లు తెలిపారు. అనంతరం జిల్లా ఆస్పత్రిలో క్షయ బాధితులకు పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు. కాగా వైద్యసిబ్బంది. నర్సింగ్ కళాశాల విద్యార్థులు ర్యాలీలో భాగంగా నృత్యాలు చేసి క్షయపై అవగాహన కల్పించారు. ఆరోగ్యవరం మెడికల్ సెంటర్, మహతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ సిబ్బంది. విద్యార్థులు సంయుక్తంగా రన్ ఫర్ టీబీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పాల్ గవి కుమార్, రిచర్డ్ వెస్లీ, షీలా వెస్లీ, కత్రినామొల్లర్ కళాశాల విద్యార్థినులు, మదనపల్లె టిబి యూనిట్ సిబ్బంది ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న ఎ.జి. పెన్షన్ అదాలత్

● జిల్లా కలెక్టర్

తిరుపతిటౌన్, మార్చి 24, మనం న్యూస్: నెల 28న ప్రభుత్వ ఉద్యోగులకు సంబందించిన పెన్షన్ అదాలత్ కార్యక్రమం ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్, విజయవాడ వారు జిల్లా కలెక్టరేట్ లో ఉదయం 11 గంటల నుండి నిర్వహించనున్నట్లు సద్వినియోగం చేసుకోవల సనిదిగా జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పెన్షన్ అదాలత్ కార్య క్రమంలో ప్రభుత్వ పించన్లు, జనరల్ ప్రావి డెంట్ ఫండ్, గ్రాట్యుటి, ఫ్యామిలీ వెల్ఫేర్ రిటర్న్లు, మిస్సింగ్ డెబిట్స్ వంటివి పరిష్కరింప బడతాయని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో కోరారు. ఇతర వివరాలకు జిల్లా ఖజానా అధికారి 9440013592 వారిని సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో కలెక్టర్ తెలియజేశారు.

# హోటల్ మేనేజ్మెంట్ కోర్సులతో.. ఉద్యోగాలు



తిరుపతి, మార్చి 24, మనం న్యూస్ : స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ అండ్ అప్లై న్యూట్రీషియన్ కోర్సుల్లో చేరుటకు ఆన్లైన్లో దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్టు ఆ సంస్థ ప్రిన్సిపాల్ రమణతెలిపారు.స్థానిక ఎస్వీ జూ పార్కు సమీపంలోని స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ అండ్ అప్లైడ్ న్యూట్రిషన్ సమావేశ మందిరంలో ప్రిన్సిపాల్ రమణ శుక్రవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి కేంద్రంలోని భారత పర్యాటక శాఖ, ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖలచే సంయుక్తంగానిర్వహించబడుతున్న స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ, అప్లైడ్ న్యూట్రీషన్లో 2023 –24 సంవత్సరమునకు హోటల్ మేనేజ్మెంట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. బీఎస్సీ హెచ్ హెచ్ ఎ మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు కు ఇంటర్మీడియట్ లో 50% మార్కులతో పాసైన నిరుద్యోగ యువత ఈ కోర్సు కు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కోర్సులోపి అండ్ బి ప్రొటెక్షన్, పి అండ్ బి సర్వీస్ ఫ్రంట్ ఆఫీస్ హౌస్ కీపింగ్ నేర్పించి నాలుగు నెలలు ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వబడుతుందన్నారు. క్రాఫ్ట్ కోర్స్ ఇన్పుట్ ప్రొడక్షన్ పెటి నరి కోర్సుకి ఎస్ఎస్సి పాసై 25 సంవత్సరాల లోపు వారు నుండి దరఖాస్తులు కోరుచున్నట్లు పేర్కొన్నారు. ఈ కోర్సులో ఒక సంవత్సరం పాటు దేశ విదేశా వంటకాలు నేర్పించి ఆరు నెలలు ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్స్ లో ప్రాక్టికల్స్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఫుట్ బేవరేజ్ సర్వీస్ కోర్స్ కు ఎస్ఎస్సి పాసై 25 సంవత్సరాల లోపు వారు నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఈ కోర్సులో ఐదు నెలల పాటు రెస్టారెంట్ బార్ సర్వీస్ నేర్పించి ఒక నెల ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్స్ లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇచ్చే సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ ఎస్టీ వారికి అయితే మూడు సంవత్సరాల వయసు సడలింపు ఉంటుందనితెలియజేశారు.ఈ కోర్సులు పూర్తయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ హోటల్లో ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. బ్యాంకు లోన్ సదుపాయం రవాణా సదుపాయం కూడా ఉంటుందని ఆయా కోర్సుల్లో చేరిన బాల బాలికలకు వేరువేరుగా హాస్టల్ సదుపాయం ఉందన్నారు. ఈ సంస్థ దరఖాస్తులు ఏదైనా సమాచారం కోసం అడ్మిషన్ కోఆర్డినేటర్ కే శివరామకృష్ణ సెల్ నెంబర్లు 97 0 0 44 0 6 0 4, మరియు 910 5 5 8 0 0 6, 97 0 1 34 38 46 లను సంప్రదించాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 30 2023 లోపు కాలేజీకి పంపించవలెనని కోరారు. ఒక్కొక్క కోర్సుల 60 మంది చొప్పున మూడు కోర్సుల్లో 180 మంది బాల బాలికలు చదువుకునే అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. అనంతరం ప్లేస్మెంట్ ఆఫీసర్ సునీత మాట్లాడుతూ ఈ కోర్సుల్లో చేరిన ప్రతి నిరుద్యోగి కి 100% ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఇందులో 80 శాతం సమస్త సార ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, 10 శాతం స్వయంకృషితో, మరో 10 శాతం బాలబాలికలు ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళుతున్నారని చెప్పారు. ప్రతి నిరుద్యోగి బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అడ్మినిస్ట్రేషన్ కోఆర్డినేటర్ శివరామకృష్ణ మాట్లాడుతూ అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ కోర్సులో చేరి 100% ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని అందులో ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు. హోటల్ మేనేజ్మెంట్, క్యాటరింగ్ టెక్నాలజీ కోర్సుల్లో చదువుతున్న శిక్షణ పొందుతున్న బాల బాలికలతో ఆయా కోర్సుల వారు శిక్షణ పొందిన విధానాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



కనేకల్ మనం న్యూస్, ఏప్రిల్ 5 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీపు జాత సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘం కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కనేకల్ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి సిఐటియు రాష్ట్ర నాయకులు నాగభూషణం కవులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని రైతులకు పండిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని ఉపాధి కూలీలకు 200 రోజులు పనులు కల్పించి దినసరి వేతనం 600 రూపాయలు చెల్లించేలని,ఎటువంటి షరతులు లేకుండా కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులు ఇచ్చి పంట రుణాలు నష్టపరిహారం పంటల బీమా సబ్సిడీ ఎరువులు ఇవ్వాలని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ వాటర్ వర్క్స్ కార్మికులందరికీ రెగ్యులైజ్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఈ డిమాండ్ల తో కూడిన అంశాల సాధనకై ఏప్రిల్ 5వ తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమానికి రైతులు కౌలు రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు పెద్ద ఎత్తున చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు కనేకల్ మండల కార్యదర్శి నాగరా జు,హమాలీ వర్కర్స్ ప్రజానాట్యమండలి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీసిటీలో జిల్లా పోలీసు అధికారుల సమావేశం



శ్రీసిటీ, మార్చి 24, మనం న్యూస్: శ్రీసిటీలో జిల్లా పోలీసు అధికారుల సమావేశం – నేరాలు, శాంతిభద్రతలపై సమీక్ష తిరుపతి ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి అధ్యక్షతన జిల్లాలోని గూడూరు, నాయుడుపేట, శ్రీసిటీ సబ్డివిజన్ల పోలీసు అధికారుల సమావేశం శుక్రవారం శ్రీసిటీలో జరిగింది. సమావేశంలో ఈ ప్రాంతంలో నేరాలు, శాంతిభద్రతలు, విజిలెన్స్పై ఎస్పీ సమీక్ష జరిపారు. ఆయా ప్రాంతాల్లో నేర నిరోధక తనిఖీలు నిర్వహించాలని, వివిధ ముఠాల చుట్టూ ఉచ్చు బిగించాలని, పెండింగ్లో ఉన్న కేసులు, తాజా ఫిర్యాదులు, పెండింగ్ విచారణలు, నాన్బెయిలబుల్ వారెంట్లు, నోటీసులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించాలని అధికారులను ఆదేశించారు. వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వారిపై సకాలంలో కోర్టు ఆదేశాలు అమలయ్యేలా, నోటీసులు అందేలా చూడాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలని పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అధికారులకు సూచనలు చేస్తూ ఫిర్యాదులతో పోలీస్స్టేషన్లకు వచ్చే వారితో మంచిగా ప్రవర్తించాలని కోరారు. అక్రమ ఇసుక తవ్వకాలు, అక్రమ మద్యం వ్యాపారం, మాదక ద్రవ్యాల రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలని, అవసరమని భావించిన ప్రాంతాలలో బీట్ల పునర్వ్యవస్థీకరణ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

## జీడిపల్లి నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి



అనంతపురం. మార్చి 23 మనం న్యూస్ ప్రతినిధి. ఉరవకొండ నియోజకవర్గం బెలుగుప్ప మండలం జీడిపల్లి గ్రామంలో నిర్వాసితుల పరిహారపు చెల్లింపులు,వారికి పునరావాసం కల్పించడంలో ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి న్యాయం చేయాలని ఎమ్మెల్సీ శివరామ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. గురువారం శాసనసభ ఆవరణంలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని ఉరవకొండకు చెందిన వై సి పి ఎమ్మెల్సీ కొనకొండ్ల శివరామిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు.తన నియోజక వర్గంలో నెలకొన్న పలు సమస్యలను అయన దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా బెలుగుప్ప మండలం జీడిపల్లిలో రైతులు తమ భూములు, ఇళ్లను జీడిపల్లి రిజర్వాయర్ కోసం త్యాగం చేశారన్నారు.వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద చెల్లించాల్సిన పరిహారములు, పునరావాసము ఇప్పటివరకు చెల్లించబడలేద న్నారు. కావున వెంటనే సమస్యను పరిష్కరించాలని శివరామ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ఇందుకు స్పందించిన సీఎం వై ఎస్. జగన్ సమస్యను వెంటనే పరిష్కరించి నివేదికలను తనకు సమర్పించాలని సంబంధిత కార్యదర్సులను ఆదేశించారు. అంతేకాక పరిహారం చెల్లింపు విషయములో శివరామిరెడ్డితో సంప్రదింపులు జరిపి ముందుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శివరామ రెడ్డి సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిదంగా ఉరవకొండలో బాలికల జూనియర్ కళాశాల, ముదిగుబ్బలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, గుడిబండలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 2009 లో మంజూరైన ప్పటికీ ఇప్పటివరకు ఆ కళాశాలలకు పోస్టులు మంజూరు చేయలేదన్నారు. కేవలం పార్ట్ టైం లెక్చరర్స్ ద్వారా కళాశాలలు నిర్వహించ బడుతున్నాయన్నారు.వాటికి వెంటనే పోస్టులు మంజూరు చేయాలని కోరారు.ఈ విషయమై గతంలో తాను లేఖ రాశానన్నారు.ఆ లేఖకు స్పందించిన విద్యాశాఖ అధికారులు పోస్టుల మంజూరుకై ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.ఇందుపై ఆర్థిక శాఖ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉందని, కనుక ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఈ కళాశాలలకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన సీఎం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆ ఫైలును తన వద్దకు పంపాలని ఆయా శాఖ కార్యదర్శులను ఆదేశించడమే కాకుండా పోస్టులు మంజూరుకై తగిన ఉత్తర్వులు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని శివరామిరెడ్డికి హామీ ఇచ్చారు.

## ఎన్నికలనిబంధనలు ఉల్లంఘిస్తే, కఠిన చర్యలు



బళ్ళారి, మార్చి 24, మనం ప్రతినిధి. రాష్ట్రంలో విధానసభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో, ముందు జాగ్రత్త చర్యలుగా, కఠిన చర్యలకు ప్రభుత్వం, ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, జిల్లాలో నిబంధనలు ఉల్లంఘించే పార్టీలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని. జిల్లా ఎస్పీ రంజిత్ కుమార్ బండారు హెచ్చరించారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏ క్షణంలోనైనా ఎన్నికల తేదీ ప్రకటించే అవకాశాలు ఉన్న నేపథ్యంలో, శాంతిభద్రతల దృష్టితో, ఇప్పటికే జిల్లాలోపలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు, ఓటర్లను ఆకట్టుకునే అందుకోసం బహుమతులు, పార్టీలు, ఇందులో వినోదాలు మద్యం పంపకాలు ఇతరత్రా, సంఘటనలకు రాజకీయ పార్టీలు గానీ, ప్రతినిధులు గాని ప్రయత్నిస్తే అలాంటి వారిపై నిర్దాక్షణంగా కఠిన చర్యలకు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఇలాంటి సంఘటనలకు సంబంధించి కొన్ని ప్రాంతాలలో కేసులు నమోదు చేయడం జరిగిందని. ఆయన సందర్భంగా తెలిపారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు కాపాడడానికి జిల్లా పోలీస్ శాఖ శక్తికి మించి శ్రమిస్తున్నట్టు, ఎందుకు రాజకీయ పార్టీలు ప్రజలు పోలీస్ శాఖతో సహకరించాలని కోరారు. జిల్లాలో బార్డర్ల వద్ద సరిహద్దుల వద్ద దాదాపు 18 చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, తనిఖీలు చేస్తున్నట్టు అవసరం మేరకు పోలీసు బలగాలను శాంతి భద్రతల స్థాపన కోసం వినియోగిస్తామన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అడిషనల్ ఎస్పీ డిఎస్పీలు సర్కిల్ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## మాజీ సీఎం సిద్ధరామయ్య బళ్లారి నుండి పోటీ చేయాలి

బళ్లారి, మార్చి 24, మనం ప్రతినిధి రాబోయే విధానసభ ఎన్నికల్లో, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బళ్లారి సిటీ స్థానం నుంచి పోటీ చేయాలని మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముండ్లూరు దివాకర్ బాబు కోరారు. శుక్రవారం రూపన గుడి రోడ్డు వద్ద గల, గంగప్ప జిన్నా ఆవరణంలో, ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బళ్లారి నుండి సిద్ధరామయ్య అలాంటి నాయకుడు పోటీ చేస్తే, బళ్లారి జిల్లాలో పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనులు పురోగతి సాధిస్తాయన్నారు. బళ్లారి సిటీ స్థానం నుండి టికెట్ ఆశిస్తూ పలువురు దరఖాస్తు చేసుకున్న మాట వాస్తవమైన, అర్హత ఉన్న వారికి లభిస్తుంది అన్నారు. కానీ సిద్ధరామయ్యకు టికెట్ కేటాయిస్తే, జిల్లాకు ఆశించిన మేరకు నిధులు రావడంతో పాటు, పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పురోగతి సాధిస్తాయన్నారు. బిజెపి పాలనలో జిల్లాలో అభివృద్ధి శూన్యంగా మారిందన్నారు. బ్రాహ్మణి, మిథల్, లాంటి పరిశ్రమలకు కేటాయించిన భూములు నిరుపయోగంగా మారడం కాకుండా, తుంగభద్ర జలాశయం నీరు సమర్థవంతంగా వినియోగం కావడం లేదన్నారు. స్వశక్తిపై ఎదగాలి. తమ కుమారుడు హనుమ కిషోర్ కు టికెట్ కేటాయించాలని కోరుతున్నారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు, దివాకర్ బాబు బదులిస్తూ ఏ నాయకుడైనా తన స్వశక్తితో ఎదగాలని, తాను మాజీ మంత్రిని తన కుమారుడికి టికెట్ అడగడం సమంజసం కాదన్నారు.సిద్ధరామయ్య పోటీ ఆహ్వానంపై, ఇప్పటికే తాను మాజీ మంత్రి, అల్లం, వీరభద్రప్ప, మాజీ ఎమ్మెల్యే నారా సూర్యనారాయణ రెడ్డిలతో చర్చించినట్టు, తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కల్లు కంబ, పంపాపతి,తిమ్మప్ప యాదవ్, బి ఎం పాటిల్, శర్మాస్, లతో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మదనపల్లి టమాటో మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సహకరించండి



మదనపల్లి, మార్చి 24, మనం న్యూస్ ప్రతినిధి: ఆంధ్ర రాష్ట్రంలోనే అతిపెద్ద మార్కెట్లలో ఒకటైన మదనపల్లి టమోటా మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సహకరించాలని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి స్థానిక శాసనసభ్యులు నవాజ్ బాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులుతో కలిసి అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో వినతి పత్రం సమర్పించారు. మదనపల్లి టమాటో మార్కెట్ యార్డ్ కు 52 షాపులకు అలాట్మెంట్, షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించాలని వినతిపత్రంలో విన్నవించుకున్నారు. వీరి వెంట మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గౌని వెంకటరమణ,సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మూలస్థాన ఎల్లమ్మ గ్రామోత్సవం



చంద్రగిరి, మార్చి 24, మనం న్యూస్ : శ్రీ మూలస్థాన ఎల్లమ్మ గ్రామోత్సవంలో సింహ వాహనంపై ఎల్లమ్మ ఊరేగారు. ఉదయం గంటలకు సుగంధ ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేకం గావించి, భక్తులను దర్శనానికి అనుమతించారు. గ్రామోత్సవానికి ఉభయదారులుగా వ్యవహరించిన రాజు శర్మ కు పాలక మండలి చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంకాలం అమ్మవారి ఉత్సవ మూర్తులను పడి కావలికి తీసుకువచ్చి, ఆలయ అర్చకులు సూరి స్వామి పర్యవేక్షణలో అమ్మవారిని సింహ వాహనంపై అధిష్టించి, సుగంధ పరిమళ వివిధ రకాల పుష్పాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి, ధూప దీప నైవేద్యాలు సమర్పించి, మంగళ, బ్యాండు, పలకల నడుమ శ్రీ మూలస్థాన ఎల్లమ్మ పట్టణపురవీధుల్లో ఊరేగుతూ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పుట్టా రామకృష్ణారెడ్డి, పాలకమండలి మెంబర్లు కోలా మల్లికార్జున (మల్లీ), వేమారెడ్డి, శిరీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో వైసీపీని నేతలు గెలుపు సంబరాలు



శాంతిపురం, మార్చి 24, మనం న్యూస్: శాసనమండలి ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం పై శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ నేతలు గెలుపు సంబరాలు చేసుకున్నారు. స్థానిక వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. భారీగా టపాకాయలు పేల్చి, కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. శాసనమండలి ఎన్నికల్లో విజయం సాధించామని టీడీపీ నేతలు గెలుపు సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదమని మండల వైకాపా నేతలు ఆరోపించారు. అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి జడ్పిటిసి శ్రీనివాసులు మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల్లో 25%స్థానాలు కూడా గెలవలేని టిడిపి నేతలు తాము విజయం సాధించామని గొప్పగా చెప్పుకుంటున్నారు అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి వెంట మేమున్నామని శాసనమండలి ఎన్నికల్లో ఎక్కువ స్థానాలను గెలుచుకోవడం అందుకు నిదర్శనం అన్నారు. ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రబాబు పాలన పై విసుగు చెందిన ప్రజలు గత శాసనసభ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 151 ఎమ్మెల్యేలను గెలిపించి వైయస్ జగన్ కు అధికారం ఇచ్చారని అన్నారు. జగనన్న సంక్షేమ పాలనతో స్థానిక సంస్థలు మున్సిపాలిటీ ఎన్నికల్లో అఖండ విజయాన్ని చేకూర్చారన్నారు. కుప్పం నియోజకవర్గంలోనూ వైసిపికి ప్రజలు పట్టం కట్టారని రానున్న శాసనసభ ఎన్నికల్లోను వైకాపా అభ్యర్థి విజయం సాధించడం తధ్యమని అన్నారు.2024 ఎన్నికల్లో టిడిపి ఓటమి ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, పంచాయతీ పార్టీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో వెన్నుపోటు



తిరుపతి, మార్చి 24, మనం న్యూస్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యేలే వెన్నుపోటు వేశారని వైఎస్ఆర్ అభిమాని రజక సంఘం నాయకులు బొమ్మగుంట రవి ఆయుర్వేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూఏపీలో, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, అయ్యా ! నీకు ఒక విన్నపం. నియోజకవర్గాలలో పార్టీ జెండాలు మోసి, పార్టీకి కష్టపడిన కార్యకర్తలకు, ఎమ్మెల్యేలు వెన్నుపోటు వేశారు. పార్టీ టికెట్లు ఇచ్చి, అహర్నిశలు కష్టపడి, మనమందరం బాగుండాలని, నీవు అనుకున్నావు జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికలలో, నీకు వెన్నుపోటు వేశారు. దీనికంత కారణం, పార్టీ ఎమ్మెల్యేలు, ఏం పని చేస్తున్నారని, కనిపెట్టక పోవడమే దీనికి, నిదర్శనం. తెలుగుదేశం వాళ్ళు ఏదో గెలిచిపోయారు, అని సంకలు గుద్దుకుంటున్నారు, ఆ అవకాశం, కూడా ఇవ్వకూడదనేది, నా అభిప్రాయం. ఇకనైనా వైయస్ జగన్ మోహన్ రెడ్డి , నీ ముందర మైకుల్లో, ఊపు దంపుడు ఉపన్యాసాలు మాట్లాడే వారిని, తరచూ నీ దగ్గర నాటకాలు వేసే వాళ్ళని, నియోజకవర్గాలలో వచ్చి, పార్టీ ఎలా ఉంది, పార్టీ కార్యకర్తలు ఎలా ఉన్నారు, పార్టీకి లీడర్లు ఎలా ఉన్నారు, అని చూసుకుంటే, చాలా మంచిది. అయ్యా! ఈ రాష్ట్రంలో, ప్రశాంత్ కిషోర్ టీమ్ ఉందంట, వాళ్లు ఎక్కడ, ఏ ఎంక్వయిరీ చేస్తా ఉన్నారో, ఎవరిని ఎంక్వయిరీ చేస్తా ఉన్నారో, ఏ హోటల్స్లో కూర్చొని ఎంజాయ్ చేస్తున్నారో, పార్టీకి నిరంతరం కష్టపడి, వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు, మీ కుటుంబం బాగుండాలని, నిరంతరం ఆలోచించే, వ్యక్తిని నేను. నా పేరు బొమ్మగుంట రవి. నాకే తెలియదు వాళ్ళు, ఎవరో. దీన్ని బట్టి ఆలోచించు, జగన్మోహన్ రెడ్డి మన పార్టీలో, ఎంక్వయిరీ ఎంత బాగా చేస్తున్నారో,నువ్వు పంపించిన మనుషులు. ఒక్కటి మాత్రం నిజం. ఎవ్వరైనా వైయస్ జగన్ మోహన్ రెడ్డికి, ద్రోహం చేస్తే, 23 మంది ఎమ్మెల్యేలకు, పట్టిన గతే పడుతుందన్నారు.

## గుండిగానపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజా కార్య క్రమం



బ్రహ్మసముద్రం.మార్చి.24 (మనం న్యూస్): బ్రహ్మసముద్రం మండల పరిధిలోని గుండిగానపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు.పదవతరగతి విద్యార్థులు ఘనంగా సరస్వతి. పూజా కార్యక్రమం నిర్వహించ డం జరిగింది.ముందుగా సరస్వతీ దేవి ఛత్రపతానికి పూల మాల వేసి భక్తితో పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో. ప్రధాన ఉపాధ్యాయుడు హెచ్ యం నాగరాజు.పొబ్బార్లపల్లి. ప్రధాన ఉపాధ్యాయుడు నరేష్.సుబ్బారావు.శశిధర్. హేమలత.తదితర ఉపాధ్యాయులు విద్యార్తులు.పాల్గొన్నారు.

## రమాదేవి హంతుకున్ని కఠినంగా శిక్షించాలి

### చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని రోడ్ ఎక్కిన దళిత సంఘం నాయకులు...



బుక్కరాయసముద్రం,( మనం న్యూస్): దళిత యువతి రమాదేవి హంతుకున్ని ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయడంతో పాటు హత్య చేసినటువంటి వాన్ని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి వెంకటేశం డిమాండ్ చేశారు.శుక్రవారం నార్పల మండల పరిధిలోని బొందల వాడ గ్రామానికి చెందిన రమాదేవిని అత్యంత కిరాతకంగా హత్య చేసిన జాఫర్ ను కటినంగా శిక్షించాలని బుక్కరాయ సముద్రం పోలీస్ స్టేషన్ ముందు రహదారిపై ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి వెంకటేష్ మాట్లాడుతూ రమాదేవి తప్పిపోయిందని 20 రోజుల క్రితం నార్పల పోలీస్ స్టేషన్ లో తల్లి,దండ్రులు పిర్యాదు చేసిన ఆచూకి తెలుసుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యం చూపారని, పైగా నిందితునిపై కేసు నమోదు చేయకపోగా కనీసం చట్టపరమైన చర్యలు తీసుకోలేదు.పోలీసుల నిర్లక్ష్యం వల్ల పిర్యాదు చేసిన 20రోజులకు శవాన్ని బహుమానంగా ఇస్తారా..?ఎస్సీ,ఎస్టీల ప్రాణాలంటే అంత చులకన చూస్తున్నారు. రమాదేవిని చంపిన నిందితునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చనిపోయిన కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నాలు చేస్తే సమస్యను పక్కదారి పట్టించేందుకు పరిహారం అనేటువంటి అంశాన్ని ముందుకు తీసుకొచ్చారు. నిందితునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి మాత్రం అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. దళిత యువతి రమాదేవిని హత్య చేసిన జాఫర్ ను పాస్ట్ ట్రాక్ కోర్టు ద్వార విచారణ జరిపాలని, రమాదేవి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు సి తిరుపాలు బాల పెద్దన్న ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న ఆంజనేయులు. చంద్ర.కొర్రపాడు నాగేంద్ర.

## రంజాన్ మాసం శుభాకాంక్షలు ....



ఉరవకొండ:మా, మార్చి 24, మనం న్యూస్: ముస్లింలకు ఎంతో పవి త్రమైన రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ఉరవకొండ నియోజక వర్గంలోని ముస్లింలకు మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులపాటు నియమ నిష్టలతో కఠిన ఉపవాస వ్రతం ఆచరించే ఈ పుణ్య పవిత్ర మాసాన్ని ముస్లిం సోదర, సోదరీమ ణులంతా జరుపుకుంటా రని,వారికి అల్లా దీవెనలు లభించాలని ఆయన ఆకాంక్షిం చారు.మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించినది, అందుకే రంజాన్ మాసానికి ముస్లింలు అత్యంత ప్రాము ఖ్యతను ఇస్తారని ఆయన పేర్కొన్నారు.ఈ మాసంలో ఆచరించే ఉపవాసం, దైవ ప్రార్థనాలు క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మికతను పెంపొం దిస్తాయని అన్నారు.అంతేకాక మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని విశ్వేశ్వరరెడ్డి అన్నారు.

## బైరెడ్డిని కలిసిన యువ నాయకులు



నల్లచెరువు మర్చి 24 మనం న్యూస్: వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిదార్థ్ రెడ్డిని శుక్రవారం తాడేపల్లి రాష్ట్రపార్టీ ప్రధాన కార్యాలయంలో మండల యువనాయకులు సానే హరినాథ్ రెడ్డి , సర్పంచులు సంఘం మండల అధ్యక్షులు దాసరి శ్రీనాథ్ రెడ్డి , దినేష్ రెడ్డి , యనమల హరినాథ్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల ధర్మానికి -అధర్మానికి మధ్య జరిగే రాజకీయ యుద్ధం లాంటిదనీ పార్టీ విజయానికి తీవ్రంగా కృషి చేయాలన్నారు.యువ నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్సిపి నీ మరల అధికారంలోకి తీసుకురావడానికి తాము శాయశక్తులూ కృషి చేస్తామన్నారు.

## వాలంటీర్ పోస్టుల భర్తీకి ఆహ్వానం



నల్లచెరువు మర్చి 24 మనం న్యూస్ : నల్లచెరువు మండలంలో 3 వాలంటీర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు శుక్రవారం ఎంపిడిఓ శకుంతల తెలిపారు అలగుండు పంచాయతీలో 1 ఉబ్బిచర్ల పంచాయతీలు 2 వాలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాలంటీర్లు ఎంపిక కొరకు అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు మర్చి 24 తేదీ నుండి 27 తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు విద్య అర్హతలు పదవ తరగతి పాసై ఉండాలని తెలిపారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి రు. 5లక్షలు విరాళం.జిల్లా కలెక్టర్‌కు చెక్కును అందజేసిన సప్తగిర్ కాంఫర్ సంస్థ



అనంతపురం. మార్చి 24 మనం న్యూస్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి సప్తగిరి కాంఫర్ సంస్థ వారు రు.5లక్షలు విరాళమిచ్చారు. శుక్రవారం సప్తగిరి కాంఫర్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ హనీఫ్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ నాగలక్ష్మిని కలిసి చెక్కును అందజేశారు.

# అకాల వర్షాలు, వడగండ్లతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారానికి చర్యలు: జేసీ కేతన్ గార్గ్




అనంతపురం. మార్చి 24మనం న్యూస్ ప్రతినిధి:జిల్లాలో ఇటీవల సంభవించిన అకాల వర్షాలు, వడగండ్లతో నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా సంయుక్త కలెక్టర్ కేతన్ గార్గ్ అన్నారు.శుక్రవారం జిల్లా వ్యవసాయ కార్యాలయంలోని సభా భవనంలో జె.సి. అధ్యక్షతన జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది.సమావేశంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులైన అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి బి. చంద్ర నాయక్ గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను వివరించారు. అజెండా వారిగా వ్యవసాయ శాఖ వాటి అనుబంధ శాఖల ప్రగతి నివేదికలను సభ్యులకు తెలియజేసారు. జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ 2022 -23 రబీ సీజన్ కు సంబ ంధించిన సామాజిక తనిఖీలలో భాగంగా ప్రతి ఆర్.బి.కె.లో జాబితాను ప్రదర్శించాలన్నారు. వ్యవసాయ ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులు రైతులకు అందుబాటులో ఉండి వారం రోజులలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల వివరాలు సేకరించాలన్నారు.వాటిని సామాజిక తనిఖీలలో భాగంగా ప్రదర్శించి ఏదైనా ఫిర్యాదులు ఉంటే తీసుకోవాలన్నారు. తుది జాబితాను జిల్లా కలెక్టర్ ఆమోదంతో ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కనీస మద్దతు ధరతో పప్పు సెనగ పంటను ఏపీ మార్కుఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.కాబట్టి ఆర్ బి కెలలో నమోదు చేసుకున్న రైతులు కొనుగోలు కేంద్రాలలో పప్పు శనగ పంటను విక్రయించాలన్నారు. అలాగే ఏపీ మార్కుఫెడ్ డి.ఎం.గోను సంచులు అవసరం ఉన్న చోట పంపించాలని ఆదేశించారు. జిల్లాలో అకాల వర్షాల కారణంగా పశువులు నష్టపోకుండా బ్యాంకు వారి సహకారంతో ఇన్సూరెన్స్ చేసే విధంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని జె.సి.సూచించారు.జిల్లా వ్యవసాయ అధికారి బి. చంద్ర నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ప్రగతి నివేదికలను సభ్యులకు తెలిపారు.జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు రబీ 2022 కి సంబంధించి ఈ పంట నమోదును పూర్తి చేయడం జరిగిందన్నారు.అలాగే ముసాయిదా జాబితాను రైతు భరోసా కేంద్రంలో ప్రదర్శిం చడం జరిగిందన్నారు.. వీటికి సంబంధించి ఏదైనా ఫిర్యాదులు ఉంటే సభ్యులు మండల వ్యవసాయ అధికారి ద్వారా తెలియజేయాల న్నారు. అకాల వర్షాల కారణంగా పంటలను నష్టపోయిన రైతులను గుర్తించి వివరాలు నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు.సి. హెచ్. సి. ద్వారా ట్రాక్టర్, వాటి పనిముట్లను, ఇతర యంత్ర పరికరాలను రాయితీపై ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్.బి.కె లకు గ్రూపుల ద్వారా రైతులకు అంది ంచడం జరుగుతుందన్నారు.ఆముదం పంటను ఈసారి వైయస్సార్ ఉచిత పంటల బీమా కింద నమోదు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, చంద్ర నాయక్, జిల్లా స్థాయి వ్యవసాయ అనుబంధ స్థాయి అధికారులు, డివిజన్ నుంచి సహాయ వ్యవసాయ సంచాలకులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు.. కామ్రేడ్ వి.కె.వెంకట్రామిరెడ్డి మృతి

### శ్రద్ధాంజలి ఘటించిన కమ్యూనిస్టులు, రాజకీయ ప్రముఖులు.



అనంతపురం.మార్చి 24.మనం న్యూస్ : జిల్లాకు చెందిన భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు వి.కె.వెంకటరామిరెడ్డి శుక్రవారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతిచెందారు. ఈ నేపధ్యంలో జిల్లాకు చెందిన కమ్యునిస్టు నేతలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు, కామ్రేడ్ వి.కె. వెంకట్రామిరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కామ్రేడ్ వి.కె.వెంకట్రామిరెడ్డి ప్రముఖ కమ్యూనిస్టు నేత కామ్రేడ్ వి.కె.ఆదినారాయణ రెడ్డి అన్న కుమారుడు. మహిళా సమాఖ్య నేత కామ్రేడ్ బి. పార్వతమ్మ ఆయన మేనత్త.ఇక కామ్రేడ్ వెంకట్రామిరెడ్డి విషయానికొస్తే అయన విద్యార్థి దశ నుండే కమ్యూనిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడయ్యాడు. నరసరావుపేటలో ఇంటర్మీడియేట్ విద్యను అభ్యసించి విజయవాడ ఎస్.ఆర్.ఆర్.అండ్ సి.వి.ఆర్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకున్నారు. 1955 -58 కాలంలో సీపీఐ అనుబంధం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ లో క్రియాశీలంగా పనిచేసి విద్యార్థి విభాగానికి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రముఖ కమ్యూనిస్టు నేతలు కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు, కామ్రేడ్ పువ్వాడ నాగేశ్వరరావులకు ఆయన సహవిద్యార్థి. వెంకటరామిరెడ్డి అనంతపురం జిల్లా యాడికి మండలం,వేములపాడు గ్రామానికి చెందిన వారు.గ్రామ పంచాయితీకి వెంకట్రామి రెడ్డి రెండు మార్లు సర్పంచ్ గా ఎన్నికై బాధ్యతలు నిర్వహించారు.అదేవిదంగా రెండుమార్లు సింగిల్ విండో ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.1983 లో తాడిపత్రి అసెంబ్లీ నియోజక వర్గానికి ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓడిపోయారు.తాడిపత్రి ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా భూస్వాములు,పెత్తందార్లు, అప్రజాస్వామిక పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలిగా అయన పేరుగాంచారు.ఆక్రమంలోనే యాడికి మండలంలో ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అవినీతి పాలకుల దౌర్జన్యాలు, అరాచకాలు, అక్రమ వసూళ్ళకు వ్యతిరేకంగా ఉద్యమ నాయకుడుగా ఎర్ర సైనికులతో కలసి పోరాటం చేశారు.దురదృష్ట వశాత్తూ అప్పట్లో జరిగిన పోరాటంలో ముగ్గురు కమ్యునిస్టు నాయకులు పోలీసుల కాల్పుల్లో మృతి చెందడం జరిగింది.కామ్రేడ్ వి.కె. ఆదినారాయణ రెడ్డి స్ఫూర్తితో కుటుంబం మొత్తం కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ముఖ్య భాగస్వాములయ్యారు. ఆయన సోదరి కామ్రేడ్ పార్వతమ్మ మహిళా ఉద్యమ నాయకురాలిగా, సోదరుడు విశ్వనాథరెడ్డి ఏ.ఐ.ఎస్.ఎఫ్ నేతగా రాణించారు. ఆక్రమంలోనే కామ్రేడ్ వెంకట్రామిరెడ్డి తమ్ముడు వి.కె.రంగారెడ్డి, ప్రదీప్ రెడ్డి, కుమార్తె రాధ ఏ.ఐ.ఎస్.ఎఫ్. కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాల్లో క్రియాశీలంగా పని చేశారు.వెంకటరామిరెడ్డి మృతి కమ్యూనిస్ట్ పార్టీకి తీరని లోటని పలువురు నేతలు పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీ పై బిజెపి తప్పుడు కేసు భనాయించడం దుర్మార్గపు చర్య

**- కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోకాళ్ళ నిరసన**

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్**



మడకశిర,మార్చి 24,మనం న్యూస్: ఏఐసిసి మాజీ అధ్యక్షులు,అహుల్ గాంధీపై బిజెపి శ్రేణులు తప్పుడు కేసులు బనాయించడం దుర్మార్గపు చర్యనని శ్రీ సత్య సాయిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,మడకశిర మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్ తీవ్రంగా ఖండించారు.రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదేశాలమేరకు శుక్రవారం హిందూపురంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు,అభిమానులు మోకాళ్ళ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో తప్పుగా మాట్లాడారని,రాహుల్ కు ప్రస్తుతం ప్రజల్లో రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి బిజెపి శ్రేణులకు రాత్రిపూట నిద్రపట్టడంలేదన్నారు.అందుకే రాహుల్ గాంధీకి రెండు సంవత్సరాలు కారగార శిక్ష విధిస్తూ సూరత్ కోర్టు తీర్పునిచ్చిన విషయం తెల్సిందేనన్నారు.దీన్ని నిరసిస్తూ హిందూపురం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.బిజెపి ప్రభుత్వం పెట్టే తప్పుడు కేసులకు కాంగ్రెస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదన్నారు.బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాను ఎండగడుతూ ప్రజలకు అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు.కోట్లాదిమంది కాంగ్రెస్ శ్రేణులు జైల్ భరో కార్యక్రమానికి కూడ వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ మనోహర్ ,నాగరాజు,జమిల్,అవ్వానుల్లా,ఎంకె యునుస్,రామాంజినేయులు,గంగాధర్,మహబూబ్ బాషా,రఫిక్,సద్రుల్లా, పీరాసాబ్, అజంతుల్లా,గౌస్,వరదరాజులు,మల్లికార్జున,నరసింహులు తదితరులు అధిక సంఖ్యలో కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్ బీ కే ను తనిఖీ చేసేన మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్



అగలి మార్చి 24 మనం న్యూస్: మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ మండలంలోని హెచ్ డి హల్లి గ్రామం సచివాలయంలో ఆర్ బీ కే ను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ముఖ్యంగా సర్పంచ్ అద్వర్యమలో సి హెచ్ సి సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది గ్రూప్ సభ్యులు కచ్చితంగా వ్యవసాయ యంత్ర పరికరాలు కొనుగోలు చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని తెలపడం జరిగింది అలాగే ఆర్ బీ కే నందు ఓజోటఋ పనితీరు ఎరువులు లభ్యత తనిఖీ చేసినారు మరియు అన్ని రికార్డ్ పరిశీలించినారు... గ్రామ రైతులు ఉన్న ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియు గ్రూప్ సభ్యులు మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## మురడిలో ఘనంగా అంజన్న రథోత్సవం



డి. హిరేహాల్ మనం న్యూస్: మండల పరిధిలోని మురిడి గ్రామం నందు ఎంతో ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎండోమెంట్ అధికారి నరసింహారెడ్డి ఆలయ రథోత్సవ కమిటీ సభ్యులు, మరియు సర్పంచ్ గంగప్ప ఎంపిటిసి గంగాధర వీరి చేతుల మీదుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రథోత్సవ కార్యక్రమం భక్తుల జనసముద్రంలో అంగరంగ వైభవంగా రథోత్సవాన్ని ఆలయం వద్ద నుండి పె న్నక్క కట్టవరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్రం, చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.ఆంజనేయ స్వామి రథోత్సవాన్ని కోలాటాలతో తప్పెట్లు తాల మేలాలతో అంగరంగ వైభవంగా, అలాగే స్వామివారి రథోత్సవకి అంతకుమునుపే పూలమాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగప్ప ఎంపిటిసి గంగాధర రథోత్సవ కమిటీ సభ్యులు పద్మనాభరెడ్డి గాదిలింగప్ప సంజీవప్ప చిదానంద బసిరెడ్డి గ్రామ ప్రజలు భక్తాదులో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లింగ వివక్ష చూపే వారిపై కేసులు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



అనంతపురం. మార్చి 24మనం న్యూస్ ప్రతినిధి: లింగ వివక్ష చూపే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ లింగ వివక్షను చూపే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో బాలల లింగ నిష్పత్తిని గమనిస్తే బాలికల శాతం తక్కువగా ఉందన్నారు. జిల్లాలో ఎక్కడైనా లింగ వివక్ష జరుగుతోందని బాధితురాలు, లేదా వారి కుటుంబ సభ్యులు తగు ఆధారాలతో తమ దృష్టికి తీసుకు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. లింగ వివక్షతను వ్యతిరేకిస్తూ ముందుకు వచ్చి ఫిర్యాదు చేసే వారికి గర్భస్త పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం అండగా ఉంటుందన్నారు. లింగ నిర్ధారణకు పాల్పడే స్కానింగ్ సెంటర్లు, వైద్యులపై చట్టపరమైన కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు అమలు చేయాలన్నారు. మొదటిసారి రూ. 10 వేలు జరిమానా, మూడేళ్ల జైలు శిక్ష, రెండోసారి రూ. 50 వేలు జరిమానా, ఐదేళ్ల జైలు శిక్ష, మూడోసారి చివరిగా రూ. లక్ష జరిమానా, ఐదేళ్ల జైలు శిక్షతోపాటు వైద్య వృత్తి గుర్తింపు శాశ్వతంగా రద్దు చేయనున్నట్లు చెప్పారు. అలాగే గర్భస్రావాలు జరగకుండా సంబంధిత వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో పోలీస్ అడిషనల్ సుపరిండెంట్ నాగేంద్రుడు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. వీరబ్బాయి ,జిల్లా నోడల్ అధికారి డా.యుగంధర్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా.సుజాత,డా.చెన్న కేశవులు, డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న, , ఆర్ డి టి డైరెక్టర్ సిర్రెప్ప,రెడ్స్ సంస్థ భానుజా, హెడ్స్ డైరెక్టర్ విజయ్ కుమార్,డెమో భారతి, డిప్యూటీ డెమో త్యాగరాజు, హెల్త్ ఎడ్యుకేటర్లు సుబ్రహ్మణ్యం, వేణు గోపాల్, కిరణ్ కుమార్, లీగల్ కన్సల్టెంట్ ఆశా రాణీ, తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంరక్షణయే ధ్యేయం..ఏ.డి. రసూల్



ధర్మవరం. మార్చి 24మనం న్యూస్: వయోవృద్ధుల సంరక్షణయే తమ ధ్యేయమని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఉమ్మడి జిల్లాల ఏ.డి. రసూల్ పేర్కొన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన వయోవృద్ధుల అవగాహన సదస్సులో అయన ప్రసంగించారు.వయో వృద్ధుల సంరక్షణ చట్టం-2007 ప్రకారం వయోవృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు, కష్టాలు కలిగినా వెంటనే ఫిర్యాదు చేయవచ్చునన్నారు. చేసిన తక్షణమే తగిన న్యాయం చేస్తామన్నారు.వయో వృద్దులకు న్యాయం చేకూర్చేందుకు ఆర్డిఓ తిప్పే నాయక్ కు కూడా వినతి పత్రాలను అందజేయవచ్చన్నారు. తద్వారా ఆర్డీవో విచారణ చేపట్టి వయోవృద్ధుల సంరక్షణకు కృషి చేస్తారన్నారు. ప్రస్తుత సమాజంలో కుమారులు, కుమార్తెలు తల్లిదండ్రులపై ఎనలేని కష్టాలు తీసుకొని వస్తుండడంతో వయోవృద్ధులు అనేక బాధలు పడుతున్నారన్నారు.కనుకనే చట్టాన్ని ఆసరాగా తీసుకొని వయోవృద్ధులకు సంరక్షణతో పాటు, చక్కటి భద్రత కూడా కల్పించడం జరుగుతుందన్నారు. అవగాహన సదస్సులో వయోవృద్ధుల హక్కులు, సంక్షేమ పథకాలను అయన వివరించారు.వయో వృద్ధులను విధి లేని పరిస్థితుల్లో వృద్ధాశ్రమంలో చేర్పించి వారి సంరక్షణకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలు అర్హులైన వృద్ధులకు అందకుంటే స్థానిక ఎంపీడీవో ద్వారా పొందే అవకాశం ఉందన్నారు.అంతేకాక వినికిడి లోపం ఉన్నవారికి ఉచితంగా వినికిడి పరికరాలను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. వయోవృద్ధులు తమ సమస్యలు తెలిపి జీవితాన్ని, సుఖవంతం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఎస్డిటి ఈశ్వరయ్య తోపాటు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 60 మంది వృద్ధులు పాల్గొన్నారు.

## అధికారం మళ్ళీ వైఎస్సార్సీపీదే

### పంచాయితీరాజ్ జోనల్ ఇంచార్జీ రమణారెడ్డి



నల్లచెరువు మర్చి 24 మనం న్యూస్ : రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్సీపీ మళ్లీ అధికారం రాబోతుందని పంచాయతీ జోనల్ ఇంచార్జీ రమణా రెడ్డి అన్నారు.తాడేపల్లి రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ప్రియతమ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మనకు శ్రీరామరక్షని తెలిపారు.సచివాలయంలో ఎమ్మెల్యేలు పీవీ సిద్దారెడ్డి , శంకర్ నారాయణ , మధుసూధన్ , చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి , ఎమ్మెల్సీ కల్పలతరెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు.ఎంపిపిల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు హనుమంతురావు ను తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.వైస్ ఎంపీపీ నారాయణ స్వామి , సర్పంచులు సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి , యువ నాయకులు , యనమల హరినాథ్ రెడ్డి , సానే హరినాథ్ రెడ్డి , ఆడిటర్ దినేష్ రెడ్డి , పాల్గొన్నారు.

## సవారమ్మ దేవికి వి శిష్ట పూజలు



బ్రహ్మ సముద్రం మార్చి 24 మనం న్యూస్: బ్రాహ్మసముద్రం మండల పరిధిలోని బైరవాని తిప్ప.ప్రాజెక్టు వద్ద వెలసిన శ్రీ సవారమ్మా దేవి కి శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు చు ట్టుప్రక్కల గ్రామా లనుండి వచ్చిన భక్తులు అమ్మ వారికి . వివిధ రకాల పూలతో అలంకరించి పూజలు నిర్వహించి తనయొక్క మొక్కులు.తీర్చు కున్నారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద చేశారు.

## అసెంబ్లీలో క్రిస్టియన్స్ బిల్లు

- ఒక చారిత్రాత్మక నిర్ణయం

- ఏపి బిషప్ కౌన్సిల్ ధన్యవాదాలు



తిరుపతి ప్రెస్ క్లబ్, మార్చి 24, మనం న్యూస్: అసెంబ్లీ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించినటువంటి దళిత క్రిస్టియన్స్‌కి సంబంధించినటువంటి బిల్లు ఒక చారిత్రాత్మక నిర్ణయం. శాసన సభ మొత్తం ఏకగ్రీవంగా ఆమోదించడం అభినందనీయమని ఏపీ డిసబ్ కౌన్సిల్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ అన్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ఒక దళిత కుటుంబంలో ఇద్దరు బిడ్డలు ఉండి ఒకరు అదే మతంలో ఉండి , రెండవవాడు క్రైస్తవ్యాన్ని స్వీకరిస్తే ఈ రెండవ వాడికి రిజర్వేషన్ వర్తించదని అదేవిధంగా దళితులకు వచ్చే రాయితీలు ఏవి ఆ రోజు నుండి రావని అనడం దుర్మార్గం. అప్పటినుండి ఇప్పటివరకు ఏ ప్రభుత్వము చర్యలు తీసుకోకుండా అన్యాయాన్ని సహిస్తూ రావడం నిజంగా దురదృష్టం. ఈనాటికి దళితుల పక్షాన నిలబడే ముఖ్యమంత్రి ఈ ఆంధ్ర రాష్ట్రానికి ఉండడం వారు చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని కులం పుట్టుకతో వస్తుంది మతం మధ్యలో వస్తుంది అని గుర్తించి అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి సుప్రీంకోర్టు కేసులో ప్రభుత్వం ఇంప్లిఎడ్ అయ్యి వారి వాదనలు వినిపిస్తానని అనడం నిజంగా క్రైస్తవ లోకం మొత్తం జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ ఉన్నది . ఈ నిర్ణయం పట్ల ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ ధన్యవాదాలు తెలియజేస్తూ మీ మేలు ఏ దళిత క్రైస్తవుడు మరువడని ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ కొనియాడారు. ఈనాడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ప్రతి దళిత క్రైస్తవుడికి ఎస్సీ హోదా ఇయ్యాలని నిర్ణయం బిల్లు చరిత్రలో నిలిచిపోతుందని ఎలమంచిలి ప్రవీణ్ అన్నారు.

## క్రీడా పోటీలలో విజయడంకా మోగించిన ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులు



తిరుపతి, మార్చి 24, మనం న్యూస్ : కరకంబాడి మార్గమధ్యంలో ఉన్న ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు వాగ్దేవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన క్రీడా పోటీలలో పాల్గొని విజయ డంక మోగించారని ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ చంద్రశేఖర రావు, విభాగాధిపతులు క్రీడా శిక్షకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యాయామశిక్షకులు కిషోర్ నాయక్ ,చెన్నయ్య ,పార్వతి , విజయలక్ష్మి, మోహన్ బాబులు విద్యార్థులను శ్రద్ధతో సాధన చేయించి పోటీలలో విజయానికి దోహదపడ్డారని అభినందించారు. క్రీడల పట్ల విద్యార్థులకు ఆసక్తిని పెంచుకుంటే ఆనందంతో పాటు ఆరోగ్యం ,ఫిట్నెస్ మెరుగుపడతాయని చురుగ్గా ఉండగలుగుతారని తెలిపారు. ఇదే విధంగా విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా పోటీలలో తగిన విధంగా ప్రోత్సాహం అందజేసి రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు కిషోర్ నాయక్ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం తగినంత క్రీడా వసతులు కల్పించడం వల్ల విద్యార్థులు ఈ అపూర్వ విజయం సాధించగలగాలని అన్నారు.కళాశాల చైర్మన్ గంగిరెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ అంబవరం, ప్రదీప్ అంబవరం పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

సూర్యాపేట మార్చి 24 మనం ప్రతినిధి: చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారిపైనైన చర్యలు తప్పవని ఎస్పీ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యలయంలో పట్టణంలోని ప్రయివేటు ఆసుపత్రుల సీనియర్ వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... లింగనిర్ధారణ, పిండ విచ్ఛిత్తీతో పట్టణ ఆసుపత్రులు, స్కానింగ్, డయాగ్నస్టిక్ సెంటర్లు మెడికల్ రంగం వివాదస్పదం అవుతుందని, ఇలాంటి పరిస్థితుల వలన వైద్యరంగం సమాజంలో విశ్వాసం కొలుపోతుందని, ప్రజలు భయందోళనకు గురి అవుతున్నారని అనారు. ఇలాంటి చర్యల వలన అభివృద్ధి చెందుతున్న నూతన జిల్లా కేంద్రానికి చెడ్డ పేరు వస్తుందని తెలిపారు. పట్టణ వైద్యులు, ఆసుపత్రులు వృత్తిలో నీతిని కలిగి ఉండాలని కొరారు. ఆసుపత్రులలో పని చేసే సిబ్బంది చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడకుండా జగ్రత్త పడాలని సూచించారు. గ్రామీణ వైద్యులను ప్రోత్సహించ వద్దని దవఖానలో ప్రజల సంక్షేమం ఆరోగ్యం దృష్ట్య మంచి చర్యలను తీసుకోవాలని, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని, ప్రజలు వైద్యులలో దైవాన్ని చూస్తారని అలాంటి విశ్వాసాన్ని ప్రజల్లో కొల్పోవద్దని పేర్కొన్నారు. లింగ నిర్ధారణ, పిండ విచ్ఛిత్తి విషయంలో చట్టాన్ని ఉల్లంఘించే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడే ఆసుపత్రులపై నిఘా పెంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచీ శ్రీనివాస్, పట్టణ సీఐ రాజశేఖర్, పట్టణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసీఆర్ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలారు

పెన్ పహడ్ మార్చి 24 మనం న్యూస్ : సిఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని టిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాచారం గ్రామం నుండి గుండెపుకుంట తండా, నుర్జాహన్‌పేట వరకు పాదయాత్ర సాగింది. 34వ రోజు 411 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పటేల్ మాట్లాడుతూ.... గత 9 సంవత్సరాలుగా ఏ రోజైన మంత్రి జగదీష్‌రెడ్డి తండాలను సందర్శించి సమస్యలను పరిష్కరించారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్మరనీయంగా ఉండిపోతారని, సాధించుకున్న తెలంగాణ కుటుంబ పాలనగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే పేట ప్రాం తానికి గోదావరి జలాలతో 90 శాతం భూములకు నీరు అందేలా కాలువలు తొవ్వించిన ఘనత హస్తం పార్టీదేనని గుర్తు చేశారు. ఈ పాదయాత్రలో ఆ పార్టీ నాయకులు బచ్చుపల్లి నాగేశ్వర్రావు, నామ ప్రవీణ్, ఫరుక్, యాట ఉపేందర్, ఎంపిటిసి పవన్, స్వామినాయుడు, పరుషురా ములు, వెంకట్‌రెడ్డి, శ్రీరాములు, శ్రీకాంత్, దేవిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పిఈఎస్ వైద్య కళాశాలలో 15వ స్నాతకోత్సవం





కుప్పం, మార్చి 24, మనం న్యూస్ : పి.ఇ ఎస్ వైద్య కళాశాల నందు 15 వ స్నాతకోత్సవం 24 వతేది శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన కార్డియో థొరాసిక్ సర్జరీ డా వివేక్ జావళి విచ్చేసారు. పిఈఎస్ యూనివర్సిటీ ఛాన్సలర్ డా.ఎంఆర్.దొరస్వామి అధ్యక్షత వహించారు. ఈ స్నాతకోత్సవంలో 150 మంది ఎంబియుఎస్ మరియు జిఎస్ మంది పిజి విద్యార్థులకు పట్టాలు అందజేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు. డా.వై.జె. విశ్వేశ్వర్ రెడ్డి పట్టభద్రులచే వైద్య వృత్తిలో పాటించవలసిన ధర్మముల ప్రమాణ స్వీకరణము చేపించారు. ముఖ్య అతిధి డా. వివేక్ జావళి మాట్లాడుతూ కుప్పం లాంటి మారుమూల ప్రాంతంలో వైద్య కళాశాల మరియు ఆసుపత్రి స్థాపించి గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులకు అత్యున్నత విద్యను అందించడం సామాన్యమైన విషయం కాదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలనుండి పట్టణ ప్రాంతాలకు వలస వెళుతున్న సమయంలో స్పెషాలిటీ మరియు సూపర్ గ్రామీణ ప్రాంతాలకు స్పెషాలిటీ తీసుకొనివచ్చి వైద్యం అందించడం గొప్ప డాక్టర్లను విషయమని తెలిపారు. వైద్య విద్యార్థులు క్రమశిక్షణ మరియు సమయపాలనతో వైద్యం అందించి సమాజంలో మంచి వైద్యులుగా స్థిరపడాలని తెలియజేసారు. డా.ఎంఆర్. దొరస్వామి మాట్లాడుతూ పి ఈ ఎస్ నాణ్యతమైన విద్య మరియు వైద్యం అందించడంలో ముందుంటుంది. అని తెలిపారు. ఈ సంవత్సరం వైయస్సార్ యూనివర్సిటీ విడుదలచేసిన ఫలితాలలో పిఈఎస్ వైద్య కళాశాల అన్ని ప్రయివేట్ విద్య సంస్థలలోకన్నా మెరుగైన ఫలితాలను సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అసోసియేట్ మెడికల్ డైరెక్టర్ డా వరూప సురేష్ మాట్లాడుతూ పట్టభద్రులైన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన పి ఈ ఎస్ విద్యార్థులు వైద్యులుగా స్థిరపడ్డారని అందుకు తాము వేసిన ఫౌండేషన్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడిందని తెలిపారు. డీన్ ప్రిన్సిపాల్ డా 'కృష్ణా రావు మాట్లాడుతూ టెక్నాలజీ ఉపయోగించి వైద్య పరీక్షలు చేయడంలో భారత దేశం : అత్యున్నత స్థానంలో ఎదుగుతున్నదని అందుకు తగిన విధముగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మెడికల్ సూపరింటెండెంట్ డా చెన్నబసవ పాటిల్ మాట్లాడుతూ పట్టభద్రులైన విద్యార్థులను అభినందిస్తూ మరి ఎన్నో ఉన్నత మైన స్థానాలకు ఎదగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి పట్టభద్రులు వారి 'తల్లితండ్రులు, అధ్యాసకులు, సిబ్బంది, అన్ని విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్వి హైస్కూల్‌లో అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలు






- జేఈఓ సదా భార్గవి

- పిల్లల నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాలి : డా. కామకోటి

- ఘనంగా ఎస్వీ ఉన్నత పాఠశాల 51వ వార్షికోత్సవం

తిరుమల, మార్చి 24, మనం న్యూస్: తిరుమల ఎస్వి హై స్కూల్ లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలతో అత్యుత్తమ విద్యను అందిస్తున్నట్లు జేఈవో శ్రీమతి సదా భార్గవి పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర ఉన్నత పాఠశాల 51వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జేఈవో మాట్లాడుతూ, శ్రీవారి హృదయానికి దగ్గరగా ఉన్న తిరుమల ఎస్వి హై స్కూల్ ఒక విద్యార్థి, ఒక ఉపాధ్యాయుడితో ప్రారంభమై ప్రస్తుతం 25 మంది ఉపాధ్యాయులు, 675 మంది విద్యార్థులు పాఠశాలలో ఉన్నట్లు తెలిపారు. టిటిడి ఈవో ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎస్వీ ఉన్నత పాఠశాలను సింఘానియా ఎడ్యుకేషనల్ ట్రస్టు సహకారంతో రాష్ట్రంలోనే గాక దేశంలోనే అత్యున్నతమైన విద్యాసంస్థల్లో ఒకటిగా తీర్చిదిద్దుతునట్లు వివరించారు. చెన్నై ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లల నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాలన్నారు. పిల్లల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలని తల్లిదండ్రులకు సూచించారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారతదేశం టెక్నాలజీ పరంగా సూపర్ పవర్ గా అవతరిస్తుందని తెలిపారు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు.దేవస్థానం విద్యాశాఖ అధికారి డా.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. సులోచనా దేవి సింఘానియా ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో టిటిడిలోని మరిన్ని విద్యా సంస్థల్లో కూడా శిక్షణ ఇవ్వాలని ఆయన కోరారు. అంతకుముందు ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, వార్షిక నివేదికను వినిపించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రేమండ్స్ వైస్ ప్రెసిడెంట్ సంజీవి సారిన్, సింఘానియా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ డైరెక్టర్ శ్రీమతి రేవతి శ్రీనివాసన్, విజివో బాలి రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# దేశంలో నంబర్ వన్‌గా కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ నిలుస్తుంది





వరంగల్, మార్చి 24, మనం ప్రతినిధి : వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం గీసుగొండ, సంగెం మండలాల పరిధిలో ఏర్పాటైన కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ దేశంలో నంబర్ వన్ గా నిలుస్తుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే వస్త్ర పరిశ్రమలో పర్యటించారు. ఈ సందర్భంగా గణేశా ఈకో టెక్, ఈకో పెట్ కంపెనీల్లో ప్లాస్టిక్ వ్యర్థ బాటిళ్లతో దారం తయారీ విధానాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఈ కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకు రైతుల సహకారంతో 1350 ఎకారాల భూసేకరణ చేయడం జరిగిందన్నారు భూసేకరణకు సహకరిం చిన ప్రతి ఒక్క రైతుకు కతజ్ఞతలు తెలియచేసారు. భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి 100 గజాల భూమిని కేటాయించడం జరిగిందని అన్నారు. ఇక్కడ నెలకొల్పే కంపెనీలలో పరోక్షంగా, ప్రత్యక్షంగా లక్ష నుండి లక్ష యాభైవేల వరకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఇప్పటికే కాకతీయ వస్త్ర పరిశ్రమలో అవసరమైన సదుపాయాల కల్పనకోసం 366 కోట్ల 75 లక్షల రూపాయల నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని, పనులు కూడా పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని తెలియచేసారు. ఈ నిధులతో వస్త్ర పరిశ్రమ చుట్టూ 29 కిలోమీటర్ల పొడవు ప్రహారీగోడ అంతర్గత రోడ్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, రెండు విద్యుత్ ఉప కేంద్రాలు (33 /11 కెవి 220 /132 /11 కెవి), ప్రధాన నీటిసరఫరా, అంతర్గత వాటర్ సరఫరాకు కేటాయించడం జరిగిందన్నారు. గతంలో మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభించుకున్న గణేశా ఈకో పెట్, గణేశా ఈకో టెక్ కంపెనీలు బ్రహ్మాండమైన ఉత్పత్తి జరుగుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కంపెనీల నుండి ఉత్పత్తి అయిన మెటీరియల్ ని విదేశాలకు కూడా నమూనాలు పంపించినట్లు తెలిపారు. ఈ కంపెనీలలో ఇప్పటికే 750 మందికి పైగా వర్కర్స్ పని చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా త్వరలోనే మరో కంపెనీ కీటెక్స్ ప్రారంభించుకోనున్నట్లు తెలిపారు. ఈ కంపెనీ ప్రారంభంతో మరో 11 000 మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. అతి త్వరలోనే మరో కంపెనీ ఎవర్‌టాప్ టెక్స్టైల్, అప్పరెల్ కాంప్లెక్స్ కంపెనీకి శంఖుస్థాపన చేసుకోనున్నట్లు తెలిపారు. ఈ కంపెనీకి ఇప్పటికే 261 ఎకరాలకు పైగా భూమి కేటాయించడం జరిగిందని, ఈ కంపెని ద్వారా మరో 11700 మందికి ఉపాధి కల్పించవచ్చని అన్నారు. అలాగే సూరత్ కు వలసపోయి తిరిగి వచ్చిన 500 కుటుంబాలకు గాను 135 ఎకరాల స్థలం కేటాయించినట్లు తెలిపారు. వారికి ఎంఎస్ ఎంఈ ద్వారా యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నదని అన్నారు. ఇవే కాకుండా మరికొన్ని కంపెనీలను నెలకొలుపొందుకు మంత్రి కేటీఆర్ కషిచేస్తున్నారని అన్నారు. ఇంత మంచి మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకు మంత్రి కేటీఆర్ చొరవ ఎంతో ఉందని, వారి కషి వల్లే ప్రపంచ దేశాల్లో పేరుగాంచిన పెద్ద పెద్ద కంపెనీలు మన రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. కాకతీయ వస్త్ర పరిశ్రమకు ప్రత్యేక నిధులు, గుర్తింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సార్లు కేంద్ర ప్రభుత్వానికి తెలిపిన ఏనాడు పట్టించుకోలేదన్నారు. కొద్దిరోజులక్రితం పిఎం మిత్రలో స్థానం కల్పించినట్లు కేంద్రం ప్రకటించింది. అందులో ప్రత్యేకమైన స్థానం మన కాకతీయ వస్త్ర పరిశ్రమకు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ, సంగెం మండలాల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపురి శివాలయం భూమి పూజ



తిరుమలగిరి మార్చి 24 మనం న్యూస్ః మండల పరిధిలోని గుండెపురి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నూతన శివాలయ నిర్మాణానికి స్థానిక శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కుమార్ శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలో రూ. 10లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన, అదేవిధంగా రూ. 10లక్షల పల్లె పకృతి వనం, రూ. 21లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్నేహలత, జడ్పీటిసి అంజలి, మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, వైస్ ఎంపిపి సుజాత, బిఆర్ఎస్ నాయకులు సంకెనపల్లి రఘునందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై అవగాహన ఉండాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్



వరంగల్, మార్చి 24, మనం న్యూస్ : గుండె కొట్టుకోవడం ఆగినప్పుడు లేదా ఊపిరితుత్తులు శ్వాస తీసుకోలేని స్థితిలో ఉన్నప్పుడు వెంటనే ప్రాణ రక్షణ ప్రక్రియలో భాగంగా చేపట్టాల్సిన సీపీఆర్ పై ప్రతి పోలీస్ అధికారికి అవగాహన కలివుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీసులు సూచించారు. శ్రీ శుభం కళ్యాణ వేదికలో వైద్య, ఆరోగ్య శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీపీఆర్ శిక్షణ కార్యక్రమాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. ఆర్మూడ్ విభాగానికి చెందిన డిస్ట్రిక్ గార్డ్స్, ఆర్మూడ్ రిజర్వ్, సెక్యూరిటీ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులతో పాటు రెగార్డ్స్ సిబ్బందికి సీపీఆర్ ఎలా చేయాలనే అంశాలపై ప్రముఖ గుండె వైద్య నిపుణులు రామక శ్రీనివాస్ వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో కార్డియాక్ అరెస్టు కారణంగా మరణాల సంఖ్య పెరిగిపోవడంతో దీనిపై స్పందించి సీపీఆర్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో శిక్షణ అందజేయడం జరుగుతోందని, కార్డియాక్ అరెస్టు కారణంగా పడిపోయిన వ్యక్తికి సీపీఆర్ ప్రక్రియ ద్వారా హదయ శ్వాసకోశ పునరుజ్జీవనం కలిగించవచ్చని, ప్రస్తుత రోజుల్లో సీపీఆర్ ప్రక్రియ పై తప్పనిసరిగా అవగాహన కలిగివుంచాలని, నిరంతరం ప్రజల మధ్య విధులు నిర్వహించే పోలీసులకు ఈ సీపీఆర్ ప్రక్రియ తెలియడం ద్వారా కార్డియాక్ అరెస్టుకు గురైన వ్యక్తిని కావడం ద్వారా వారి కుటుంబాని మేలు చేసివాళ్ళము అవుతామని, అలాగే ప్రతి ఒక్కరు వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఏడాది ఒకమారు పూర్తి ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాల్సిన అవసరం వుందని. ముఖ్యంగా ఈ పరీక్షల ద్వారా ముందుస్తుగానే వ్యాధులను గుర్తించి తగు చికిత్సను తీసుకోవడం సులభం అవుతుందని, అలాగే కార్డియాక్ అరెస్టు బారిన పడకుండా వుండాలంటే వ్యక్తిగత అలవాట్లలో మార్పురావాలని, ఆహారపు అలవాట్లకు సంబంధించి నియమ నిబంధనలు పాటించాల్సి వుంటుందని, తప్పనిసరిగా శారీరక వ్యాయామం అవసరమని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్, క్రైమ్స్ డిసిపిలు కరుణాకర్, మురళీధర్, అదనపు డిసిపిలు పుష్పా సంజీవ్, కుమార్, ఎసిపి లు నాగయ్య, అనంతయ్య, సీపీఆర్ శిక్షణా కోర్డినేటర్ డా లలితాదేవి, యూనిట్ డాక్టర్ విద్యావతి, ఆర్ఐ లు నగేష్, చంద్రశేకర్, భాస్కర్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సర్పంచ్ కథనాయకుడు కార్యదర్శి మేధావి

### అభివృద్ధిలో కీలక పాత్రలు ఎమ్మెల్యే రాజయ్య





లింగాలఘణపురం, మార్చి 24, మనం న్యూస్ : సర్పంచ్ కథానాయకుడిగా కార్యదర్శి మేధావిగా సమన్వయంతో గ్రామాల అభివద్ధికి పాటుపడి మండల స్థాయి జాతీయ పురస్కారాలు తీసుకువచ్చారని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం జరిగిన దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ పురస్కార్ ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై 21 మంది గ్రామపంచాయతీ సర్పంచులకు మండల జాతీయ స్థాయి పంచాయితీ పురస్కారాలను నెల్లుట్ల, నేల పోగుల గ్రామాలకు అదనంగా మరో రెండు పురస్కారాలు కుందారం, వనపర్తి గ్రామాలకు అదనంగా ఒక్కొక్క అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ అభివద్ధి చెయ్యాలనే లక్ష్యంతోనే మన ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గ్రామపంచాయతీ అకౌంట్లో నేరుగా డబ్బులు వేస్తున్నారు అన్నారు. బంగారు తెలంగాణలో ప్రతి గ్రామం ఆదర్శంగా ఉండాలన్నారు సర్పంచులు, కార్యదర్శులు ప్రజలకు అవసరాలకు అనుగుణంగా గ్రామాల అభివద్ధి చేస్తున్నారన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గ్రామాల్లో పల్లె ప్రగతిని తీసుకువచ్చి గ్రామపంచాయతీ చట్టాన్ని ఏర్పాటు చేసి ఎంపీటీసీలకు హక్కులు, నిధులు, విధులను తీసుకువ చ్చారన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పల్లెలు అభివద్ధి పథంలో నడుస్తున్నా యన్నారు ముఖ్యమంత్రి కలలుగన్న గ్రామస్వరాజ్యం సిద్ధించిందన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా మన గ్రామాలు అభివద్ధి చెందుతున్నాయి అన్నారు ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ సంకల్పాన్ని అడ్డుకోలేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయశ్రీ ఉపేందర్, జడ్పిటిసి వంశీధర్ రెడ్డి, వైస్ ఎంపిపి కిరణ్, ఎంపిడిఓ మల్లికార్జున్, తహసీల్దార్ అంజయ్య, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు

## ప్రగతి పథంలో సాగుతున్న పల్లెలు

### -ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



బెజ్జంకి, మార్చి 24, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రంలోని పల్లెలు ప్రగతి పథంలో సాగుతున్నాయని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బెజ్జంకి మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వం దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్ మండల స్థాయి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై అవార్డులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయని, ఒకప్పుడు అపరిశుభ్ర పరిసరాలతో, సౌకర్యాలు లేకుండా ఉన్న పంచాయతీలు నేడు పచ్చదనం, పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయని, ప్రతి పల్లె మౌలిక వసతులు సమకూర్చుకొని ఆదర్శంగా నిలుస్తుందన్నారు. జాతీయ స్థాయి అవార్డులకు ఎంపికయ్యే స్థాయికి చేరుకోవడం సీఎం కేసీఆర్ పరిపాలనా దక్షతకు నిదర్శనమన్నారు. ఎంపిపి లింగల నిర్మల, జెడ్పిటిసి కవి త, ఏఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి,ఎంఆర్‌ఓఎంపిడిఓ,సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో... దిగాలుగా రైతన్న



కల్లూరు, మార్చి 24 (మనం న్యూస్) : గత కొద్ది రోజులుగా పడుతున్న అకాల వర్షాల కారణంగా రైతన్నలకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. కష్టపడి పండించి పంటచేతికి వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యంతో పంట నేలపాలు అయింది. దీంతో దిగాలు పడి ఎదురు చూడడమే తప్ప, చేసేదేమి లేకపోయింది. వారం రోజుల్లో కోయాల్సిన పంట, నష్టపోవడంతో పెట్టిన పెట్టుబడి రాకపోగా అప్పుల పాలైయ్యే పరిస్థితులు కనబడుతున్నాయి. గత రెండు రోజుల క్రితం ఖమ్మం జిల్లా బోనకల్లు మండలంలో నష్టపోయిన పంటలను రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పర్యటించి నష్టపోయిన పంటలకు ఎకరానికి పదివేల చొప్పున మంజూరు చేయమని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మండలంలో పలు గ్రామాల్లో నష్టపోయిన రైతులు ఉన్నారని సమాచారం. యర్రబోయినపల్లిలో దొడ్డపునేని సర్వేశ్వరరావు అనే రైతు 5 ఎకరాలు వరి వేస్తే దాదాపు మూడు ఎకరాలు పైచిలుకు నేలరాలడంతో అయోమయంలో ఉన్నారు. పంట నష్ట సహాయం కోసం అగ్రికల్చర్ అధికారిణి సంప్రదించారు. రైతు సమస్య పై స్పందించిన వ్యవసాయ అధికారిణి క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని సాధ్యమైనంత వరకు రైతులకు న్యాయం చేస్తానని ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పంట నష్ట పరిహారం ఇప్పించాలని మండల ప్రజలు కోరుకున్నారు.

## ట్రైకార్ క్రింద సబ్సిడీతో యూనిట్ల మంజూరు

**- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



ఖమ్మం, మార్చి 24 (మనం బ్యూరో) : ట్రైకార్ పథకం క్రింద మంజూరైన యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులు, బ్యాంకర్లతో ట్రైకార్ యూనిట్ల గ్రౌండింగ్ పై భద్రాచలం ఐటీడీఏ పీవో గౌతమ్ పోట్రూ తో కలిసి, కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన యువత స్వయం ఉపాధికి, ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు ట్రైకార్ క్రింద సబ్సిడీ తో యూనిట్ల మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక మద్దతు పథకం క్రింద 451 యూనిట్ల లక్ష్యం కాగా, 221 యూనిట్లు ఇప్పటి వరకు మంజూరు కాగా, ఎంపిడిఓ వద్ద 25, బ్యాంకర్ల వద్ద 28 ఉండగా, పరిపాలనా అనుమతుల కొరకు 198 యూనిట్లు సమర్పించినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ రవాణా ప్రణాళిక క్రింద 62 యూనిట్ల లక్ష్యం ఉండగా 55 యూనిట్లు మంజూరు చేశామన్నారు. 53 యూనిట్లకు సబ్సిడీ విడుదల చేయగా, ఇప్పటి వరకు 41 యూనిట్ల గ్రౌండింగ్ పూర్తయినట్లు ఆయన తెలిపారు. మిగులు యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రౌండింగ్ పూర్తయిన యూనిట్లకు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించాలన్నారు. లబ్ధిదారులు యూనిట్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందేలా అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, శిక8సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కృష్ణా నాయక్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం




కొత్తగూడెం, మార్చి 24 (మనం ప్రతినిధి) : పురపాలక సంఘ కార్యాలయము నందు మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన, కొత్తగూడెం మున్సిపల్ బడ్జెట్ 2023 2024 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ అంచనాలు 2022-2023 ఆర్థిక సంవత్సరపు సవరించిన బడ్జెట్ అంచనాల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ బడ్జెట్ సమావేశానికి కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు . ఈ యొక్క సమావేశంలో ముందుగా వివిధ అభివృద్ధి పనుల కోసం కొత్తగూడెం మున్సిపాలిటి కి రూ.115.00 కోట్లు తెచ్చిన సందర్భంగా శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు ని కౌన్సిల్ సభ్యులు గజమాల తో సత్కరించారు. ఈ సమావేశములో మున్సిపల్ బడ్జెట్ పై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. తెలంగాణ పురపాలక సంఘముల చట్టం – 2019, సెక్షన్ – 107 సెక్షన్ 108 ప్రకారం పురపాలక సంఘ ఆదాయము నుండి జీతాలు, పొరుగు సేవల ఉద్యోగాల జీతాలు, పారిశుధ్య నిర్వహణ,కరెంటు బిల్లులు, రుణ వాయిదాల చెల్లింపులు 10% నిదులను పురపాలక సంఘం సొంత14వ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి) హరితహారం 10 శాతం పనులను కేటాయించారు. అదే విధంగా తప్పనిసరి పద్దులకు కేటాయింపులు పోను మిగిలినపురపాలక సంఘ సొంత నిధుల నుంచి 1/3 వంతు నిధులను పురపాలక సంఘంలో విలీనమైనప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాలు, మైనారిటీ ప్రజలు నివసించే ప్రాంతాలలో మురికి వాడల ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్ లో కేటాయింపులు చేశారు. తదుపరి మిగిలిన పురపాలక సంఘ నిధులను పార్కులు,వైకుంఠధామల అభివృద్ధి, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, సమీకృత సమతల అభివృద్ధి, జంతువధశాలల నిర్మాణం, శాస్త్రీయ పద్ధతిలో డంపింగ్ యార్డుల నిర్వహణ, వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు కేటాయింపులు చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు,మున్సిపల్ కమీషనర్ జి. రఘు, మున్సిపల్ డిఇ టి నవీన్ కుమార్, మున్సిపల్ మేనేజర్ యల్.వి.సత్యనారాయణ , అకౌంటెంట్ వై సుజాత , టిపియస్ బి.ప్రభ ాకర్ ,టి ఓ.డి. రాము , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కంటి వెలుగు పథకం మన ఇంటికే వెలుగు లాంటిది

**- ప్రతి ఒక్కరికీ కంటి పరీక్ష జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలి**
**- సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు**
**- రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**





ఖమ్మం, మార్చి 24 (మనం బ్యూరో) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 100 రోజుల పాటు చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, కంటి వెలుగు పథకం మన ఇంటికే వెలుగు లాంటిదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఖమ్మం కార్పోరేషన్ 15వ డివిజన్ అల్లిపురం రైతు వేదిక, 24వ డివిజన్ శాంతి నగర్ల లోని మిషన్ హాస్పిటల్ నందు ఎర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌తో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ కంటి పరీక్ష జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. మన ముఖ్యమంత్రివర్యులు ఎంతో ముందు చూపుతో తలపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరు కలిసి విజయవంతం చేద్దామని ఆయన అన్నారు. రెండవ విడత కంటి వెలుగు ఖమ్మం ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, పినరయి విజయన్, కె.చంద్రశేఖర్రావు అధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించుకున్నామని గుర్తు చేశారు. గ్రామాల్లో కంటి చూపు సమస్యతో బాధపడే వారి బాధలు తీర్చేందుకు ముఖ్యమంత్రి ఎంతో ముందు చూపుతో కంటి వెలుగు అనే ఈ గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం ఎంతో అద్భుతంగా విజయవంతం అయిందన్నారు. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని, రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలు కంటి చూపు పట్ల ఆశ్రద్ధ చేయకుండా ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకుని విజయవంతం చేయాలని అన్నారు. కంటి వెలుగు నిర్వహించేందుకు గ్రామంలో కావాల్సిన వసతులను స్థానిక ప్రజాప్రతినిధులు దగ్గరుండి ఆయా సౌకర్యాలు కల్పించి గ్రామంలో ఉన్న ప్రజలను కంటి పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహిం చాలని సూచించారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరినీ పంచాయతీ అధికారులు, నేతలు ఇంటికెళ్లి ఈ కార్యక్రమం దగ్గరకు తీసుకు వెళ్లి పరీక్షలు చేయించాలన్నారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్ళజోడు ఉచితంగా పంపిణీ, అలాగే అవసరం అయినా వారికి ఉచితంగా ఆపరేషన్ కూడా చేస్తారని ఆయన తెలిపారు. ఇంత మంచి కార్యక్రమాన్ని మనం అందరం కలిసి విజయవంతం చేయాలన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికీ పరీక్ష జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. దీర్ఘకాలంగా ఆల్లిపురం గ్రామంలో రైతులు ఎదు ర్కొటున్న ఇనాం భూముల హక్కు సమస్యపై మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో పరిష్కారం లభిం చిందని, ఇనాం భూములు సాగు చేసుకుంటున్న అర్హులైన రైతులకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓఆర్‌సీ) ద్వారా ఆయా భూమి మీద హక్కు కల్పించడం పట్ల మంత్రి వర్యులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లా డుతూ అల్లీపురం గ్రామంలో ఎన్నో సంవత్స రాలుగా అపరిష్కృతంగా ఉన్న ఇనాం భూములకు సంబంధించిన సమస్యను మన రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు ప్రత్యేక చొరవ తీసుకొని 60 మందికి (ఓఆర్‌సీ) ఇప్పించడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. రాష్ట్రంలో ఒ.ఆర్.సికి సంబంధించి ప్రక్రియ నిలుపుదల చేయడం జరిగిందని, మన జిల్లాలో ఉన్న సమస్యలను పరిష్కరించాలనే సంకల్పంతో రైతుల పక్షపాతిగా ఉండిమంత్రివర్యులు నేడు పట్టాలు అందించడం జరిగిందన్నారు. అల్లీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రానికి పరిధిలో ఉన్న వారందరు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకొని ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకొని కంటిచూపును కాపాడుకోవాలన్నారు. రీడింగ్, కుట్టుమిషన్, వెల్డింగ్ వర్క్స్ చేసే వారందరికి ఏదో చిన్న కంటి లోపం ఉంటుందని ఈ కార్యక్ర మంలో పరీక్షలు చేయించుకొని నివారించు కోవాలని కలెక్టర్ కోరారు. రీడిరగ్, ప్రిస్కిప్షన్ కళ్లజోళ్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 3 లక్షల మందికి కంటి పరీక్షలు చేసి కళ్ళ జోడ్లను అందిచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ ఎన్.మధుసూధన్, నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దోరెపల్లి శ్వేత, రెవిన్యూ డివిజన్ అధికారి రవీంద్రనాథ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ మాలతీ, డాక్టర్ బాలకృష్ణ, కార్పొరేటర్లు కమర్తపు మురళి, రావూరి కరుణ, వలరాజు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ రైతు సంక్షేమ పార్టీ

**- ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియనాయక్**





ఇల్లందు, మార్చి 24 (మనం న్యూస్) : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పాల్గొని మాట్లాడుతూ అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఆర్థిక సహాయంతో ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 3000 ఎకరాలు 500 మంది రైతులకు లబ్ధి- ఎంఎల్ఏ బానోత్ హరిప్రియ నాయక్ రాళ్ల వాన తో పంట దెబ్బతిన్న ప్రతి ఎకరాకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ రైతన్నకు నేనున్నా అంటూ భారీ సాయం ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్ర శేఖర రావు కి ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియనాయ క్రృత్యేకధ న్యవాదాలుతెలియజేశారు....ఇటీవల కురిసిన భారీ వడగండ్ల వాన వలన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని రాష్ట్రవ్యాప్తంగాతో పాటు ఇల్లందు నియోజకవర్గంలో కూడా వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఐదు మండలాలలో దెబ్బతిన్న పంటల గురించి క్షేత్రస్థాయిలో అధికారుల నుండి వివరాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన పదివేల రూపాయలు ఆర్థిక సాయం కింద ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఐదు మండలాలలోని దాదాపు 3 వేల ఎకరాల్లో పంట కి పంటసాయం అందుతుందని దాదాపు 500 మంది రైతు కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం అంది లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. అంతేకాకుండా బిఆర్ఎస్ పార్టీ అంటే భారత రైతు సమితి అని కూడా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే పంట సాయం రైతు బంధు రైతు బీమా కింద రైతులకు చేదోడు వాదోడుగా ఉంటున్న తెలంగాణ ప్రభుత్వం, నేడు పంట నష్ట సాయం కింద పట్టాదారు రైతులతో పాటు,కౌలు రైతన్నకు కూడా 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం అనేది గొప్ప విషయమనిఎమ్మెల్యే హరి ప్రియనాయక్ అన్నారు. అంతేకాకుండా గత పాలకులు ఏనాడు రైతన్నను పట్టించుకున్న దాఖలాలు లేవని గత ప్రభుత్వాలు వరదల కింద నష్టపోయిన పంటకు ఏనాడు ఆర్థిక సాయం అందించలేదని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గుర్తు చేశారు.. అంతేకాకుండా ఈ ఆర్థిక సహాయంరాష్ట్ర ప్రభుత్వం చేయడం గొప్ప విషయం అని, ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. దేశవ్యాప్తంగా రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చిన బిజెపి ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని రైతన్న సమస్యలపై బీజేపీ నాయకులు ఏనాడు పెదవి విప్పి మాట్లాడలేదని రాష్ట్రంలో కురిసిన అకాలవర్షాల వల్ల రాష్ట్రంలో వేలఎకరాలలో పంట నష్టం జరిగినప్పటికీ బిజెపి నాయకులకు కళ్ళు కనిపించడం లేదా..??? అని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఎద్దేవా చేశారు... అంతేకాకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా పంట సాయం కింద ఆర్థిక సహాయాన్ని అందించాలని ఎమ్మెల్యే హరి ప్రియ నాయక్ డిమాండ్ చేశారు.

# శ్రీరామనవమికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

**- జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ డాక్టర్ వినీత్ జి**
**- రామనవమి,పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలి**





భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 24 (మనం ప్రతినిధి) : జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ డాక్టర్ వినీత్ జి నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వివిధ శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ ఈ నెల 30 న జరగబోయే శ్రీరామనవమికి వివిధ ప్రాంతాల నుండి భద్రాచలానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తులు భద్రాచలం చేరుకోవడానికి ఉపయోగించే రహదారుల్లో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.బందోబస్తు ప్రకారం కేటాయించిన విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది రోల్ క్లారిటీతో బాధ్యతగా పనిచేయాలని తెలిపారు.అనంతరం పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ద్వారా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానికంగా పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని నిరంతరం సందర్శిస్తూ ఉండాలని,ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టి పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింతగా పెంచాలని కోరారు.ఫిబ్రవరి నెలలో వర్టికల్స్ వారీగా విధులలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రసంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఇ విజయ్ బాబు, భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, డిఎస్పీలు రమణ మూర్తి, వెంకటేష్, రాఘవేంద్రరావు, రెహమాన్, నందీరామ్ తోపాటు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకి మంత్రి శంకుస్థాపన



జగిత్యాల ప్రతినిది మార్చి 24 (మనం న్యూస్ ):జిల్లాలోని రాయికల్ మహితాపూర్ మధ్య 2 కోట్ల 90 లక్షలతో హై లెవల్ వంతెన , రామోజీ పెట్ రోడ్డులో 1కోటి 40 లక్షల తో కల్వర్టు నిర్మాణానికి ,రాయికల్ పట్టణము లో శ్రీ నాగారపు ఆంజనేయ స్వామి ఆలయం లో 11 లక్షల తో ధ్యాన మందిరం నిర్మాణా నికి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ,స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ లు కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మెన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ మోర హనుమ ండ్లు,ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జెడ్పీటీసీ అశ్విని జాదవ్,వైస్ చైర్మన్ గంద్రరమాదేవి,పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు ఇంతియాజ్,కొల శ్రీనివాస్, సర్పంచుల ఫోరంశ్రీని వాస్, ఎంపీటీసీల ఫోరం నాగరాజు,ఎంపిడిఓ సంతోష్, సర్పంచులు, కౌన్సిలర్లు,ఎంపీటీసీలు,ఉపసర్పంచ్‌లు,ప్రజా పతినిదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్**



కొత్తగూడ, మార్చి 24 (మనం న్యూస్) : గిరిజన ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదని రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు .శుక్రవారం జిల్లాలోని అత్యంత మారుమూల ప్రాంతమైన ఏజెన్సీ ప్రాంతంలోని కొత్తగూడ మండలం ముస్మి గ్రామంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీకారం చుట్టారు.జిల్లా కలెక్టర్ శశాంక జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు ములుగు శాసనసభ్యులు సీతక్క లతో కలిసి మంత్రి సుమారు 70 లక్షలతో బిటి రోడ్డు, 20 లక్షలతో నిర్మించే గ్రామపంచాయతీ భవనం లకు శంకుస్థాపన చేశారు. అనంతరం భవన నిర్మాణం పనులకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమన్నారు. నీటి ఎద్దడి పై నీటిపారుదల ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు అనంతరం ప్రజలతో మాట్లాడుతూ గిరిజన ప్రజలకు పాకాల చెరువు నీటిపై ఎత్తిపోతల పథకం నిర్మించి ఈ ప్రాంతంలోని గొలుసు కట్టు చెరువులన్నింటినీ సాగునీరు తో నింపుతామని తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు త్రాగునీరు కొరత ఉండదన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక్ మాట్లాడుతూ గిరిజన యువత చదువుకోవాలన్నారు పిల్లల చదివే పెద్దలు ఆస్తిగా పరిగణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కుమారి ఆంగోత్ బిందు ములుగు శాసన సభ్యురాలు సీతక్క ఐ టి డి ఏ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి హేమలత తాసిల్దార్ నరేష్ ఎంపీడీవో భారతి తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది

**రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్**



గోదావరిఖని,మార్చి 24(మనం న్యూస్) : పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందనిపెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్నిగౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి అన్నారు.శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి ఆర్మేడ్ రిజర్వ్ విభాగం నందు పని చేస్తూ పదోన్నతులు పొందిన 68 మంది సిబ్బందిని పోలీస్ కమీషనర్ అభినందించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలనికష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, సమయం దొరికినప్పుడల్లా యోగ,వాకింగ్,రన్నింగ్ చేస్తూ ఉండాలని సూచించారు.మానసికంగా శారీరకంగా ఒత్తిడి నీ దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మోహన్,ఏఆర్ ఏసిపి సుందర్ రావు,మధుకర్, శ్రీధర్, విష్ణు ప్రసాద్,రామగుండం కమిషనరేట్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం, ఆర్ఎస్ఐ లు రాజేష్, ప్రవీణ్,అనిల్, విశ్వజా లు పాల్గొన్నారు.

## మహిళ భద్రతే 'షీ టీమ్' లక్ష్యం

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**




రాజన్న సిరిసిల్ల, మార్చి 24, (మనం న్యూస్): మహిళల రక్షణ షీ టీమ్ యెక్క ముఖ్య ఉద్దేశమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.సిరిసిల్ల పట్టణంలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళ భద్రతే 'షీ టీమ్' లక్ష్యం అనే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ,సైబర్ క్రైమ్స్,ఆన్లైన్ ఫ్రాడ్స్ ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తూ, విద్యార్థులని చైతన్య పరచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.మహిళా సురక్షిత అంటే మహిళలకు మాత్రమే బాధ్యత కాదు ఇది అందరి బాధ్యత అన్నారు. అమ్మాయిలను బంధువులు కాని, ఇతరులు ఎవరైనా ఫోన్ కాల్స్ ద్వారా గాని, మెసేజ్ ల ద్వారా గాని, సోషల్ మీడియా ద్వారా గాని ఇబ్బందులకు గురి చేసినా, మహిళలను ఎవరైనా వెంబడిస్తే వెంటేనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కి సమాచారం అందివ్వాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచబడటం జరుగుతున్నారు. మైనర్ బాలికలపై ఎవరైనా అఘాయిత్యాలు చేస్తే ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందనినన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ విస్వప్రసాద్, సిఐ అనిల్ కుమార్, ఎంఈవో రఘుపతి, షీటీమ్ ఎస్ఐ ప్రేమ్ దీప్, ఎస్ఐలు రాజు, శ్రీకాంత్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, షీటీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒడిపోతామనే భయంతోనే రావట్లేదు..

## అంత సీన్ లేదంటూ నిప్పులు చెరిగిన ఫ్యాన్స్



న్యూఢిల్లీ: ఆసియా కప్ వేదిక వ్యవహారంపై భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుల మధ్య వాగ్వాదం చెలరేగిన విషయం తెలిసిందే! పాక్‌లో టోర్నీ నిర్వహిస్తే ఆ గడ్డపై భారత్ కాలు మోపదని బీసీసీఐ కార్యదర్శి జై షా వ్యాఖ్యానించగా.. తాము కూడా వరల్డ్ కప్ ఆడేందుకు భారత్‌లో అడుగుపెట్టమంటూ పాక్ బోర్డు తిరుగు సమాధానం ఇచ్చింది. ఇప్పటికీ ఈ విషయంపై ఇరు దేశాల మాజీలు, ఫ్యాన్స్ మధ్య మాటల యుద్ధం జరుగుతూనే ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ వివాదానికి చెక్ పెట్టేందుకు గాను ఐసీసీ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఆసియా కప్ పాక్‌లోనే నిర్వహించేందుకు అంగీకరించిన ఐసీసీ.. భారత్‌కి సంబంధించిన మ్యాచ్‌లను విదేశాల్లో నిర్వహించేలా ప్రణాళికలు రచించినట్టు తెలిసింది.ఈ క్రమంలోనే పాకిస్తాన్ మాజీ క్రికెటర్ ఇమ్రాన్ నాజిర్ టీమిండియాను ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. పాకిస్తాన్ గడ్డపై ఓడిపోతామనే భయంతోనే వాళ్లు ఇక్కడికి రావడం లేదంటూ కుండబద్దలు కొట్టాడు. ''భద్రతా కారణాలనేవి కేవలం ఒక సాకు మాత్రమే. పాకిస్తాన్‌కి ఆస్ట్రేలియా వంటి పెద్ద జట్లు కూడా వచ్చాయి. కానీ టీమిండియా మాత్రం పాక్‌కు రావడానికి సాకులు వెదుకుతోంది. పాకిస్తాన్ గడ్డపై ఓడిపోతామనే భయంతోనే.. వాళ్లు ఇక్కడికి రావడం లేదు. దమ్ముంటే పాకిస్తాన్‌కి వచ్చి క్రికెట్ ఆడండి. అప్పుడే ఎవరి సత్తా ఏంటో అన్నీ తెలుస్తాయి'' అంటూ ఇమ్రాన్ చెప్పుకొచ్చాడు. ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్ అంటే సాధారణంగానే అంచనాలు ఏర్పడుతాయని, కానీ భారత జట్టుకి ఓటమిని తట్టుకునే శక్తి ఉండదని, అందుకే భద్రతా కారణాల్ని చూపిస్తూ ఇక్కడికి రాలేమంటూ సాకులు చెప్తున్నారని పేర్కొన్నాడు.ఈ విధంగా ఇమ్రాన్ వ్యాఖ్యానించడంతో.. అతనిపై ఇండియన్ ఫ్యాన్స్ తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. పాక్‌లో పరిస్థితులు ఎలా ఉంటాయో అందరికీ తెలుసని.. గతంలో ఇంగ్లండ్, న్యూజిలాండ్ జట్లు అప్పటికప్పుడే తమ సిరీస్‌లు రద్దు చేసుకున్నారని.. ఆ విషయం గుర్తు లేదా? అంటూ ధ్వజమెత్తారు. ఎంతో పటిష్టమైన టీమిండియా లాంటి జట్టుపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి ముందు.. ఆలోచించుకుంటే మంచిదని హెచ్చరించారు. భారత్‌ని ఓడించేంత స్థాయి పాక్‌కి లేదని, ముందు మీ స్థాయి ఏంటో మర్చిపోవద్దంటూ కౌంటర్లు వేశారు.

## రొనాల్డో ప్రపంచ రికార్డు.. మెస్సీ చూస్తూ ఊరుకుంటాడా?



బ్రూనస్ ఎయిర్స్: ప్రస్తుత ఫుట్‌బాల్ తరంలో లియోనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో ఎవరికి వారే సాటి. వ్యక్తిగతంగా ఎన్నో రికార్డులు అందుకున్న ఈ ఇద్దరు సమానంగానే కనిపించినా మెస్సీ ఒక మెట్టు పైన ఉంటాడు. అందుకు కారణం గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఫిఫా వరల్డ్ కప్‌లో అర్జెంటీనాను విజేతగా నిలపడమే. అన్నీ తానై జట్టును నడిపించిన మెస్సీ అత్యధిక గోల్స్ చేసి 36 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ అర్జెంటీనాకు మూడోసారి టైటిల్ అందించాడు. ఈ దెబ్బతో రొనాల్డో కాస్త వెనుకబడినట్లుగా అనిపించాడు. అయితే వ్యక్తిగతంగా చూస్తే మాత్రం ఇద్దరు పోటాపోటీగా ఉంటారు. ఒక రికార్డు రొనాల్డో బద్దలు కొట్టాడంటే వెంటనే మెస్సీ తన పేరిట ఒక రికార్డును లిఖించుకోవడం చూస్తూనే ఉంటాం. తాజాగా రొనాల్డో దేశం తరపున అత్యధిక మ్యాచ్లు ఆడిన తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. అయితే నీ వెనుకే నేను వస్తా అంటూ మెస్సీ కూడా తన కెరీర్లో 800వ గోల్ సాధించి కొత్త రికార్డు అందుకున్నాడు. బ్రూనస్ ఎయిర్స్ వేదికగా గురువారం అర్జెంటీనా, పనామాల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్లో మెస్సీ సేన 2–0 తేడాతో విజయం సాధించింది. ఆట 89వ నిమిషంలో అర్జెంటీనాకు లభించిన ఫ్రీకిక్ను మెస్సీ తనదైన శైలిలో గోల్గా మలిచాడు. దీంతో తన కెరీర్లో 800వ గోల్ పూర్తి చేసుకున్న మెస్సీ అర్జెంటీనా తరపున 99వ గోల్ సాధించాడు. వంద గోల్స్ మార్కు చేరుకోవడానికి మెస్సీ ఇక్క అడుగు దూరంలో మాత్రమే ఉన్నాడు. ఇక క్లబ్స్ తరపున 701 గోల్స్ చేసిన మెస్సీ ఓవరాల్‌గా 800 గోల్స్‌తో కొనసాగుతున్నాడు. గతేడాది డిసెంబర్‌లో ఖతర్ వేదికగా జరిగిన ఫిఫా వరల్డ్ కప్‌లో విజేతగా నిలిచిన జట్టుతోనే అర్జెంటీనా బరిలోకి దిగడం విశేషం.

## 'అతడు ఆరెంజ్ క్యాప్ గెలిస్తే ఢిల్లీ క్యాపిటల్సే ఛాంపియన్'

### మాజీ క్రికెటర్ అజయ్ జడేజా



న్యూఢిల్లీ: క్రికెట్ అభిమానులను అలరించ డానికి ఐపీఎల్ సిద్ధమవుతోంది. మార్చి 31 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. ఇప్పటికే చాలా మంది ఆటగాళ్లు తమ తమ ఫ్రాంచైజీలు ఏర్పాటు చేసిన క్యాంపుల్లో చేరిపోయి ప్రాక్టీస్‌లో మునిగితేలుతున్నారు. ఈ సీజన్‌లో ఏ జట్టు విజేతగా నిలుస్తుంది? ఏ ఆటగాడు అత్యధిక పరుగులు చేస్తాడనే వాటిపై అప్పుడే విశ్లేషణలు మొదలయ్యాయి. ఇటీవల భారత్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో రాణించిన ఆసీస్ బ్యాటర్ మిచెల్ మార్ష్ ఐపీఎల్‌లోనూ ప్రభావం చూపుతాడని భారత మాజీ ఆటగాడు అజయ్ జడేజా అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ ఆరంభ సీజన్ (2008)లో మిచెల్ మార్ష్ సోదరుడు షాన్ మార్ష్ లీగ్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచి ఆరెంజ్ క్యాప్ అందుకున్న విషయాన్ని గుర్తు చేసుకు న్నాడని, కానీ అతడు ప్రాతినిధ్యం వహించిన పంజాబ్ జట్టు ఛాంపియన్గా నిలవలేదని వివరించాడు. ప్రస్తుతం మిచెల్ మార్ష్ ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్నాడు. 'భారత్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో మిచెల్ మార్ష్ అద్భుత ంగా ఆడాడు. ఈ ప్రదర్శనతో ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులు చాలా సంతోషపడి ఉంటారు. అతడు ఇప్పుడు ఫామ్‌లోకి వచ్చాడు. మిచెల్ సోదరుడు షాన్ మార్ష్ ఒకసారి ఆరెంజ్ క్యాప్ గెల్చుకున్నాడు.కానీ,అప్పుడు పంజాబ్ విజేతగా నిలవలేకపోయింది. ఒకవేళ ఈ సీజన్‌లో మిచెల్ మార్ష్ ఆరెంజ్ క్యాప్ గెల్చుకు ంటే ఢిల్లీ క్యాపిటల్స్ టైటిల్‌ని సొంతం చేసుకుం టుంది. ఈ ఆటగాడి ప్రభావం అలాంటిది మరి' అని అజయ్ జడేజా పేర్కొన్నాడు. రోడ్డు ప్రమాద ంలో గాయపడి రిషభ్ పంత్ ఈ సారి ఐపీఎల్ లో ఆడటం లేదు.డేవిడ్ వార్నర్‌ను కెప్టెన్‌గా, అక్షర్‌పటేల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు.

# అవసరమైతే ఐపీఎల్ ఆడటం మానేయండి

### ఆటగాళ్ల పనిభారంపై రవిశాస్త్రి వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: ప్రపంచకప్ సమీపిస్తున్నందున అన్ని జట్లు సన్నాహాలు మొదలెట్టాయి. ఇలాంటి తరుణంలో కీలక ఆటగాళ్లు గాయాలబారిన పడుతుండటం భారత్‌ని కలవరపెడుతోంది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన రిషభ్ పంత్ ఎప్పటికీ కోలుకుంటాడనే దానిపై స్పష్టత లేదు. గాయాల కారణంగా జట్టుకు దూరమైన బుమ్రా, శ్రేయస్ అయ్యర్ అందుబాటులోకి రావడానికి కనీసం నాలుగైదు నెలల సమయం పట్టే అవకాశముంది. మరికొన్ని రోజుల్లో ఐపీఎల్ ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీలో స్టార్ ఆటగాళ్లందరూ ఆడనున్నారు. ఈ సమయంలో వీరంతా తమ ఫిట్‌నెస్ కాపాడుకోవడం ముఖ్యం. ఈ నేపథ్యంలో భారత మాజీ కోచ్ రవిశాస్త్రి బీసీసీఐకి కీలక సూచన చేశాడు. ప్రపంచకప్‌ని దృష్టిలో ఉంచుకుని కీలక ఆటగాళ్ల మ్యాచ్‌ల భారాన్ని తగ్గించేందుకు ఐపీఎల్ ఫ్రాంచైజీలతో బీసీసీఐ, ఆటగాళ్లు మాట్లాడాలని చెప్పాడు. అవసరమైతే ఆటగాళ్లు ఐపీఎల్‌లో ఆడకూడదని సూచించాడు.''కీలక ఆటగాళ్లు గాయాల బారినపడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. మేం క్రికెట్ ఆడినప్పుడు ఇన్ని సదుపాయాలు లేవు. అయినా, 8–10 సంవత్సరాలు సులభంగా ఆడటం మీరు చూశారు. చాలా మంది ఏడాదిలో 8–10 నెలల పాటు ఆడేవారు. ప్రస్తుతం అప్పటి కంటే ఎక్కువ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. అందులో ఎలాంటి సందేహం లేదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో లీగ్‌లలో ఆటగాళ్లు భాగం కావడంతో వారి విశ్రాంతి సమయం తగ్గుతోంది. బీసీసీఐ, ఆటగాళ్లు కూర్చొని చర్చించుకోవాలి. మీకు క్రికెట్ చాలా అవసరం. అదే సమయంలో విశ్రాంతి కూడా ముఖ్యం. అవసరమైతే ఐపీఎల్‌లో ఆడకండి. బీసీసీఐ బాధ్యత తీసుకుని.. 'ఈ ఆటగాళ్లు మాకు కావాలి. భారత్‌కు వీరి సేవలు అవసరం. వారు ఈ మ్యాచ్‌లు (ఐపీఎల్) ఆడకపోతే బాగుంటుంది' అని ఫ్రాంచైజీలతో చెప్పాలి'' అని రవిశాస్త్రి వివరించాడు.

## బంతి పట్టిన ధోనీ.. ఆశ్చర్యంలో అభిమానులు



న్యూఢిల్లీ: త్వరలో ప్రారంభంకానున్న ఐపీఎల్‌లో చెన్నై సారథి మహేంద్ర సింగ్ ధోనీ బౌలింగ్ చేయబోతున్నాడా అనే అనుమానం కలగక మానదు అతడి ప్రాక్టీస్ సెషన్స్ వీడియో చూస్తే. మరి ఈ సీజన్‌లో అతడేం అద్భుతం చేయబోతున్నాడో తెలియదు కానీ, చెపాక్ మైదానంలో మాత్రం బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఈ మేరకు వీడియోను సీఎస్కే ఫ్రాంచైజీ తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేసింది. వీడియో చూస్తే అతడు నెట్స్‌లో సరదాగా గడిపాడని మాత్రం అర్థమవుతోంది. మామూలుగా ధోనీ బ్యాటింగ్, వికెట్ కీపింగ్‌పైనే ఎక్కువగా దృష్టి పెడతాడనేది అందరి భావన. కానీ, అతడు బంతిని గింగిరాలు తిప్పుతూ బౌలింగ్ చేయడం అభిమానుల్ని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇది సీఎస్కే పట్ల తనకున్న నిబద్ధతను, కష్టపడేతత్వాన్ని ప్రతిబింబిస్తోందని వీడియో చూసిన అభిమానులు భావిస్తున్నారు. ఓ వైపు ధోనీకి ఇదే ఆఖరి ఐపీఎల్ అని కొందరు భావిస్తున్నారు. దీనిపై సీఎస్కే మాజీ ఆటగాడు షేన్ వాట్సన్ స్పందించాడు. ధోనీ చాలా ఫిట్‌గా ఉన్నాడని అతడు మరో నాలుగేళ్ల వరకు ఆడగలడని అభిప్రాయపడ్డాడు.ఇప్పటి వరకూ నాలుగు సార్లు టైటిల్ నెగ్గిన సీఎస్కే ఈసారి కూడా టైటిల్‌పై కన్నేసింది. అందుకోసం వేలంలో ఇంగ్లాండ్ ఆల్రౌండర్ బెన్‌స్టోక్స్‌ను దక్కించుకుంది. గత సీజన్‌లో అందుబాటులో లేని దీపక్ చాహర్‌ను తిరిగి సొంతం చేసుకుంది. గాయం కారణంగా గత సీజన్‌లో కొన్ని మ్యాచ్‌లకు దూరమైన రవీంద్ర జడేజా సైతం ఈ సీజన్‌లో అలరించనున్నాడు. జట్టుపై అభిమానుల అంచనాలు కూడా భారీగానే ఉన్నాయి. ఈ సారి ఎలాగైనా తమ అభిమాన జట్టు విజయం సాధించాలని ఆశిస్తున్నారు. ఐపీఎల్ తొలి మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో మార్చి 31న జరగనుంది.

# రిషభ్ పంత్‌కి ఢిల్లీ క్యాపిటల్స్ అరుదైన గౌరవం



న్యూఢిల్లీ: ఓ కారు ప్రమాదంలో యంగ్ క్రికెటర్ రిషభ్ పంత్ తీవ్ర గాయాలపాలైన విషయం తెలిసిందే! ఈ ప్రమాదం జరిగినప్పటి నుంచి రిషభ్ క్రికెట్‌కి దూరంగా ఉన్నాడు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న అతడు.. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్కి కూడా దూరం కాను న్నాడు. అతని స్థానంలో డేవిడ్ వార్నర్ ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ఫ్రాంచైజీ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఇంతవరకూ ఎవ్వరు చేయని ఓ పని చేసేందుకు శ్రీకారం చుట్టింది. పంత్ జెర్సీ నంబర్‌తో ఆటగాళ్లందరూ బరిలోకి దిగాలని ఢిల్లీ మేనేజ్మెంట్ ఫిక్స్ అయ్యింది. ఈ విషయాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ ధృవీకరించాడు.''ఈ ఏడాది ఐపీఎల్‌లో మేము పంత్‌ను చాలా మిస్ అవ్వబోతున్నాం. అతడు గాయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. ఐపీఎల్లో జరిగే ప్రతీ మ్యాచ్లోనూ.. డగౌట్లో అతడు నా పక్కన కూర్చోవాలని నేను భావిస్తున్నాను. ఒకవేళ అది కుదరకపోతే.. మాకు సాధ్యమయ్యే మార్గాల్లో రిషభ్ని జట్టులో భాగం చేయాలని అనుకుంటున్నాం. అతడి అతడి జెర్సీ నంబర్ను మా షర్టులపై లేదా క్యాప్లపై ఉంచాలి నిర్ణయించాం. అతడు మా జట్టుతో లేకపోయినా.. ఎప్పటికీ అతడే మా నాయకుడని తెలియజేయడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాం. పంత్ స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలన్నది మేమింకా నిర్ణయించలేదు. అయితే.. సర్ఫరాజ్ ఖాన్ మాత్రం మా జట్టుతో చేరాడు'' అంటూ రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు.ఈ ఏడాది సీజన్‌కి ముందు తాము ప్రాక్టీస్ మ్యాచ్లు కూడా ఆడాలని అనుకుంటున్నామని రికీ పాంటింగ్ తెలియజేశాడు. ఐపీఎల్ చరిత్రలో ఓ క్రీడాకారుడికి ఇలాంటి గౌరవం దక్కడం ఇదే మొదటిసారి. కాగా.. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ మార్చి 25వ తేదీ నుంచి ప్రారంభం కాబోతోంది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తన తొలి మ్యాచ్లో ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ మార్చి 26వ తేదీన సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభం కానుంది.

# నువ్వు 'మహానటి' ఏంటీ అంటూ ట్రోల్ చేశారు



సినిమాలో ఉన్న గొప్ప విషయం ఏం టంటే.. చనిపోయిన వారిని కూడా బతికిస్తుంది. ఎంతో ఉన్నతమైన విలువలు కలిగిన వారు.. ప్రముఖులు మరణించినా.. వారి చేసిన పాత్రలు.. వారి బయోపిక్‌ల ద్వారా నిత్యం బతికే ఉంటారు. ఇక ప్రతి మెతుకు మీద తినేవాడి పేరు రాసి ఉంటుంది అని పెద్దలు చెప్తారు. అలాగే గుర్తుండిపోయే ప్రతి పాత్ర మీద ఒక నటుడు పేరు రాసి ఉంటుంది. ఆ ఒక్క పాత్ర వారి జీవించినా మరణించినా ప్రేక్షకుల మనస్సుల్లో మాత్రం చెరిగిపోకుండా ఉంటుంది. ఒక హీరోయిన్ కెరీర్‌లో ఎన్ని పాత్రలు అయినా చేయని.. ఆ గుర్తుండిపోయే పాత్రనే ఆమె జీవితం మొత్తం మార్చేస్తుంది. కీర్తి సురేష్.. కాదు కాదు మహానటి. నటి సావిత్రి బయోపిక్‌లో ఆమె నటన.. ఎన్నేళ్లు అయినా కీర్తిని గుర్తుంచుకునేలా చేస్తుంది. సావిత్రిగా కీర్తి నటించింది అనడం కన్నా జీవించింది అని చెప్పాలి. అయితే ఈ పాత్ర చేసే ముందు కీర్తి ట్రోల్ చేయబడింది అని చాలా తక్కువమందికి తెలుసు. మహానటి సావిత్రి బయోపిక్‌లో నువ్వెంటీ.. నీకు సెట్ అవ్వదు అని ఎంతోమంది విమర్శించారు. ఇదే విషయాన్నీ కీర్తి ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె నటిస్తున్న దసరా ప్రమోషన్స్‌లో ట్రోలింగ్ గురించి చెప్పుకొచ్చింది. మహానటి సినిమాను ఒప్పుకున్న సమయంలో నేను చాలా ట్రోల్స్ ఎదుర్కొన్నాను. నువ్వు మహానటి ఏంటి, నువ్వు ఆ పాత్రకి ఎలా సరిపోతావు అంటూ కామెంట్స్ చేసిన వాళ్ళు చాలామంది ఉన్నారు. అసలు నాగి.. ఈ ప్రాజెక్ట్ కోసం నా దగ్గరకు వచ్చిన పుడు నేను మొదట నో చెప్పాను. కానీ దర్శకుడు నాగ్ అశ్విన్ పట్టుబట్టి నాపై నాకు నమ్మకాన్ని కలిగించి ఇది నువ్వు చేయగలవని ధైర్యాన్ని ఇచ్చి నాతో చేయించాడు. ఆయన నన్ను ఎంతో నమ్మారు. నాకు అదే అనిపించింది. నన్నెందుకు నమ్మకూడదు అని, అందుకే ధైర్యంగా మహానటి చేశాను. సావిత్రమ్మ కూతురును అడిగి ఆమె ఎలా ఉండేవారు.. ఎలా నడిచేవారు.. అన్ని నేర్చుకున్నాను. మహానటి సినిమాలో నటించే సమయంలో.. నటించిన తర్వాత ఎదురయ్యే సవాలను విమర్శలను ముందుగానే కొంతమేరకు ఊహించగలిగాను. ఇక ఈ విషయంలో చిత్ర బృందం నాకు ఎప్పుడు ధైర్యాన్ని ఇచ్చింది అంటూ చెప్పుకొచ్చింది. ఇకపోతే ఈ సినిమా తరువాత కీర్తి అంతటి విజయాన్ని మాత్రం అందుకోలేదు.దసరా సినిమాలో ఆమె డీ గ్లామర్ రోల్ చేస్తుంది. మరి ఈ సినిమాతో కీర్తి మంచి విజయాన్ని అందుకుంటుందేమో చూడాలి.

# నితిన్, రష్మిక క్రేజీ మూవీ లాంచ్




'భీష్మ' లాంటి కూల్ ఫన్ ఎంటర్‌టైనర్ సినిమాని తెలుగు ఆడియన్స్‌కి ఇచ్చిన టీం నుంచి మరోకొత్త సినిమా అనౌన్స్ అయ్యింది. మైత్రీ మూవీ మేకర్స్ అనౌన్స్ చేసిన ఈ ప్రాజెక్ట్ భీష్మ కాంబినేషన్‌ని రిపీట్ చేస్తూ దర్శకుడు వెంకీ కుడుముల, హీరోయిన్ రష్మిక, హీరో నితిన్‌లు కలిసి ఈ ప్రాజెక్ట్ చేస్తున్నారు. 'వీఎన్ఆర్ ట్రియో' అనే వర్కింగ్ టైటిల్‌తో అనౌన్స్ అయిన ఈ మూవీకి జీవీ ప్రకాష్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఇటివలే అనౌన్స్ అయిన ఈ మూవీ ఈరోజు గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా వచ్చి చిత్ర యూనిట్‌పై క్లాప్ కొట్టాడు. ముహూర్తపు షాట్‌కి గోపీచంద్ మలినేని, బాబీ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ ముహూర్త కార్యక్రమానికి హను రాఘవపూడి, బుచ్చిబాబు సన హాజరై చిత్ర యూనిట్‌కి స్క్రిప్ట్‌ని అందించారు. ఈ ఫన్ కన్నా మించి అని చెప్తున్న వెంకీ కుడుముల నితిన్ అండ్ రష్మికని పెట్టి ఎలాంటి సినిమా చేస్తాడో చూడాలి. నిజానికి వెంకీ కుడుముల మెగాస్టార్ చిరంజీవిని డైరెక్ట్ చెయ్యాల్సి ఉంది కానీ ఆ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లలేదు. దీంతో కాస్త టైం తీసుకున్న వెంకీ కుడుముల నితిన్ సినిమా వర్క్స్ మొదలుపెట్టాడు.

మనం సినిమా

## సినిమాల్లోకి రావడానికి చాలా భయపడ్డా: దుల్కర్ సల్మాన్



'మహానటి', 'సీతారామం' సినిమాలతో తెలుగు వారికి బాగా చేరువ య్యారు దుల్కర్ సల్మాన్. మమ్ముట్టి కుమారుడిగా సినీరంగంలోకి అడుగుపెట్టి కొన్నిరోజులకే మంచి గుర్తింపు తెచ్చుకు న్నారు. చాలా మంది స్టార్ హీరోల కుమారులు 20 ఏళ్లకే పరిశ్రమలో అడుగుపెట్టినా.. దుల్కర్ మాత్రం 28 ఏళ్లకు చలనచిత్ర రంగ ప్రవేశం చేశారు. తాను ఎందుకు ఆలస్యంగా రావాల్సి వచ్చిందో తాజాగా ఓ మీడియా సమావేశంలో తెలిపారు.''నేను ఈ రంగంలోకి రావడానికి మొదట చాలా భయపడ్డాను. అందుకే 28 ఏళ్లు వచ్చే వరకు ఆగాను. సినిమాల్లోకి వచ్చిన కొత్తలోనూ నేను నటించగలనా.. థియేటర్‌లో ప్రేక్షకులు నన్ను రెండు గంటలు చూడగలరా అని అనుకున్నా. ఆ వయసులో మనపై మనకు పెద్దగా నమ్మకం ఉండదు. ఎంతో అభద్రతాభావానికి లోనవుతుంటాం. నా పరిస్థితి కూడా అదే. పైగా అప్పుడు మలయాళ చిత్రపరిశ్రమలో నెపోటిజం బాగా చర్చనీయాంశమైన విషయం. మా నాన్న ఈ రంగంలో లెజెండ్. ఆయనకు ఎంతో మంది అభిమానులు ఉన్నారు. ఆయన పేరును నేను చెడగొడతానే మోనని భయపడ్డాను. కానీ, ఇప్పుడు సినిమానే నా జీవితమైపోయింది. నాపై సినీ రంగ అంతగా ప్రభావం చూపింది. అది నా ప్రపంచంగా మారిపోయింది'' అని దుల్కర్ తెలిపారు.దుల్కర్ తెలుగు, హిందీలతో పాటు తమిళం, మలయాళంలోనూ సినిమాలు చేస్తూ మంచి పేరు తెచ్చుకుని ఫ్యాషన్ ఐకాన్‌గా మారిపోయారు. ప్రస్తుతం ఆయన సొంత బ్యానర్‌లో 'కింగ్ ఆఫ్ కొట' అనే సినిమాలో నటిస్తున్నారు.

## మంచు బ్రదర్స్ మధ్య విభేదాలు..



మంచు సోదరులు మనోజ్, విష్ణు మధ్య విభేదాలు ఉన్నాయంటూ గత కొంత కాలం గా తెగ ప్రచారం జరుగుతున్న విష యం తెలిసిందే. అయితే, వారి మధ్య విభేదాలు ఉన్నట్లు ఎక్కడా బాహాటం కాలేదు. ఇటీవల మనోజ్ రెండో వివాహం భూమా మౌనిక రెడ్డితో ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ వివాహం మనోజ్ తండ్రి మోహన్‌బాబు, ఇతర కుటుంబ సభ్యులకు అస్సలు ఇష్టం లేదని.. అందుకే మనోజ్ వివాహం సోదరి మంచు లక్ష్మి తన నివాసంలోనే అంతా తానై దగ్గరుండి జరిపించిందంటూ ప్రచారం జరిగింది. వివాహ వేడుకలో కూడా మంచు విష్ణు దంపతులు అంటీముట్టనట్టు కనిపించారు. ఈ పరిణామంతో మంచు కుటుంబంలో విభేదాలు ఉన్నట్లు అంతా మాట్లాడుకున్నారు.ఈ నేపథ్యంలో మంచు బ్రదర్స్‌కు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. వీడియో చూస్తే మంచు మనోజ్ అనుచరుడైన సారథిపై విష్ణు దాడి చేసినట్టు తెలుస్తోంది. ఈ వీడియోను మనోజ్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా షేర్ చేయడం ఇప్పుడు చర్చకు దారి తీస్తోంది. 'ఇండ్లలోకి వచ్చి మా వాళ్లను, బంధువులను ఇలా కొడుతుంటారండి. ఇదీ ఇక్కడి పరిస్థితి' అంటూ మనోజ్ చెప్పుకొచ్చాడు. తన అనుచరుడు సారధి ఇంటికి వెళ్లి అతడిపై మంచు విష్ణు దాడి చేసినట్లు చెప్పాడు. ఇందుకు సంబంధించిన వీడియోను మనోజ్ ఫేస్‌బుక్, ఇన్‌స్టా స్టోరీస్‌లో స్టేటస్‌గా పెట్టి.. కొద్దిసేపటి తర్వాత తొలగించాడు.

# జూలై 28న పవన్-సాయిధరమ్ తేజ్ మూవీ రిలీజ్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తనపై ఉన్న అపోహలకు తెర దింపుతున్నారు. బరిలోకి దిగితే 'మనల్ని ఎవడ్రా ఆపేది' అన్నట్టుగా ఉంది ఆయన వ్యవహార శైలి. 'పవన్ కళ్యాణ్‌తో సినిమానా!? అది ఎప్పుడు పూర్తవుతుందో, ఎప్పుడు విడుదల అవుతుందో చెప్పలేం' అనే పరిస్థితి ఇప్పటి వరకూ ఉన్న మాట నిజం. అయితే దానిని తోసిరాజంటూ ఈ మధ్యే మొదలెట్టిన సినిమాను శరవేగంగా పూర్తి చేసి త్వరితగతిన విడుదల చేయబోతున్నారు. ఇటీవలే పవన్ కళ్యాణ్, సాయిధరమ్ తేజ్ ప్రధాన పాత్రధారులుగా పీపుల్స్ మీడియా సంస్థ 'వినోదాయ సీతం' తమిళ రీమేక్‌ను ప్రారంభించింది. మాతృకకు దర్శకత్వం వహించిన సముతిర ఖనికే ఇక్కడా మెగా ఫోన్ అప్పగించారు. ఈ మూవీ షూటింగ్ యుద్ధప్రాతిపదికన జరుగుతోంది. ఇంకా పేరు నిర్ణయించనప్పటికీ దీని విడుదల తేదీని ప్రకటించారు. జూలై 28న పవన్ కళ్యాణ్ – సాయిధరమ్ తేజ్ మూవీ విడుదల కాబోతోంది. గతంలో జూలై 15వ తేదీ పవన్ కళ్యాణ్ నటించిన 'తమ్ముడు' మూవీ విడుదలై ఘన విజయం సాధించింది. ఇక పవన్ కళ్యాణ్ తాజా చిత్రానికి సంబంధించిన మరో అప్ డేట్ కూడా 'ఆన్ ద వే' అంటూ మేకర్స్ ఊరిస్తున్నారు. బహుశా అది టైటిల్ కు సంబంధించింది కావచ్చు. ఏదేమైనా కొత్త తెలుగు సంవత్సరాదిలో పవర్ స్టార్ అభిమానులకు పీపుల్ మీడియా అధినేత టి.జి. విశ్వప్రసాద్ సూపర్ అప్ డేట్ ఇచ్చారు. విశేషం ఏమంటే వచ్చే నెల 21న సాయి ధరమ్ తేజ్ 'విరూపాక్ష' మూవీ కూడా రిలీజ్ కాబోతోంది. ఆ రకంగా సాయి ధరమ్ తేజ్ సైతం లైన్ లోకి వచ్చేసినట్టే! ఇక సెట్స్ పై ఉన్న 'హరిహర వీరమల్లు', 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రాలను పూర్తి చేసి, పవన్ కళ్యాణ్ సుజీత్ దర్శకత్వంలోని సినిమాకు వెళ్ళిపోవాల్సి ఉంటుంది.

# మౌత్ టాక్‌తో దూసుకుపోతోన్న రంగమార్తాండ..



క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ రంగమార్తాండ. నటసామ్రాట్‌కు రీమేక్‌గా తెరకెక్కిన ఈ మంచి విజయాన్ని అందుకుంది. కేవలం మౌత్ టాక్ తోనే హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది రంగమార్తాండ. ఈ సినిమాలో ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, రమ్యకృష్ణ కీలక పాత్రల్లో నటించి మెప్పించారు. అలాగే శివాత్మిక, రాహుల్ సిప్లిగంజ్ ఇతర పాత్రల్లో నటించారు. ఇక ఈ ఎమోషనల్ కంటెంట్‌తో తెరకెక్కిందని తెలుస్తోంది. ఈ హిట్‌తో ఫుల్ ఖుషీలో ఉన్నారు కృష్ణవంశీ. చాలా కాలం తర్వాత మంచి హిట్ అందుకున్నారు ఈ క్రియేటివ్ డైరెక్టర్. ఈ రిలీజ్‌కు ముందే ఈ సినిమాను కొంతమంది సినీ ప్రముఖులకు ప్రీమియర్స్ వేసి చూపించారు కృష్ణవంశీ. చూసిన వారంతా చాలా బాగుందని, కన్నీళ్లు తెప్పించిందని, గుండె బరువెక్కిందని అందరు రివ్యూ ఇచ్చారు.ఇక ఈ మొదటి షో నుంచే హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఇక ఈ విడుదలైన రెండు రోజుల్లో ఎంత కలెక్ట్ చేసిందో ఇప్పుడు చూద్దాం.. నైజాం 0.32 కోట్లు, సీడెడ్ 0.08 కోట్లు, ఉత్తరాంధ్ర 0.08 కోట్లు, ఈస్ట్ 0.06 కోట్లు, వెస్ట్ 0.03 కోట్లు, గుంటూరు 0.06 కోట్లు, కృష్ణా 0.05 కోట్లు, నెల్లూరు 0.03 కోట్లు, ఏపీ, తెలంగాణ కలిపి 0.71 కోట్లు, రెస్ట్ ఆఫ్ ఇండియా, ఓవర్సీస్ కలిపి 0.08 కోట్లు, వరల్ వైడ్ గా 0.79 కోట్లు కలెక్ట్ చేసింది రంగమార్తాండ. రాబోయే రోజుల్లో ఈ కలెక్షన్ ఎక్కువయ్యే అవకాశాలు ఉన్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.